# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్.టి.ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 1 సంచిక : 261 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా సోమవారం 28 సెప్టెంబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 261 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NTR DIST, MON 28 SEPTEMBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur




## ఆ రెండు పార్టీలతో నష్టమే..

### ఈ నెల 30న ఆధారాలతో వస్తా: విజయసాయిరెడ్డి

- ఈ నెల 30న విశాఖలో విజయసాయి రెడ్డి కీలక ప్రెస్‌మీట్
- రెండు కుటుంబ పార్టీల వల్ల రాష్ట్రానికి నష్టమంటూ ఆరోపణ
- ఆధారాలతో సహా వివరాలు బయటపెడతానని ప్రకటన
- ఉత్తరాంధ్ర సమస్యలు, మత మార్పిడులపైనా మాట్లాడనున్నట్లు వెల్లడి
- ప్రజల ముందు మరో 5 కొత్త ప్రతిపాదనలు ఉంచనున్న విజయసాయి

**పెన్ పవర్ డెస్క్:**రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి మరో కీలక ప్రెస్‌మీట్‌కు సిద్ధమయ్యారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ రాజకీయ పార్టీల వల్ల ప్రయోజనం లేకపోగా, తీవ్ర నష్టం జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెడతానని ఆయన ప్రకటించారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు, విశాఖపట్నంలోని దసపల్లా హోటల్ వేదికగా ఈ వివరాలను వెల్లడిస్తానని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పలు కీలక అంశాలను ప్రస్తావించనున్నట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జరుగుతున్న అన్యాయం, ప్రస్తుత రాజకీయాల్లోని తెరవెనుక పొత్తులు, గిరిజనులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మత మార్పిడుల వంటి విషయాలపై మాట్లాడతానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజా ప్రయోజనాల

- మిగతా 2లో

# పల్లె పండుగ 3.0

## ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన

- ఈ నెల 29న ‘పల్లె పండుగ 3.0’ కార్యక్రమం ప్రారంభం
- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ‘పల్లె పండుగ 3.0’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.

సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా



పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. “ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి ‘పల్లె పండుగ 3.0’ను విజయవంతం చేయాలి” అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ఒకటి కాదు రెండు సార్లు మొజ్తబాపై దాడులు..

### శిథిలాల నుంచి ఆయన్ను వెలికితీశాం..

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన ప్రారంభంలోనే మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. ఆ దాడిలో ఆయన కుమారుడు, కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా కూడా మరణించినట్లు

- మిగతా 2లో




## దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు..

### ప్రారంభించిన అమిత్ షా

**పెన్ పవర్ డెస్క్:** దేశ రైల్వే వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ సమూలంగా మార్చారని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గుజరాత్‌లోని సబర్మతి రైల్వేస్టేషన్‌లో దేశంలోనే మొట్టమొదటి ఎల్ఎన్‌జీ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభిం చారు. అనంతరం నిర్వహించిన

- మిగతా 2లో



## డిజిటల్ అరెస్టులపై సీబీఐ ఉక్కుపాదం..

## 10 రాష్ట్రాల్లో సోదాలు..

### ఇద్దరు అరెస్ట్

**పెన్ పవర్ డెస్క్:** దేశంలో తీవ్ర కలకలం రేపుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరాలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉక్కుపాదం మోపుతోంది. ఆపరేషన్ చక్ర-VI లో భాగంగా

- మిగతా 2లో

## సహనం కోల్పోయిన మంత్రి..

## ప్రతిపక్ష ఎమ్మెల్యే సహాయకుడిపై దాడి

**పెన్ పవర్ డెస్క్:** దిల్లీ ప్రజా పనుల శాఖ మంత్రి పర్వేశ్ వర్మ సహనం కోల్పోయారు. ప్రతిపక్ష ఆప్ ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ ఎదుటే.. ఆయన వ్యక్తిగత సహాయకుడి చెంప చెళ్లుమనిపించారు. ఈ ఘటన పశ్చిమ దిల్లీలోని తిలక్ నగర్‌లో చోటు చేసుకుంది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తిలక్‌నగర్‌లో ఇటీవల రోడ్డు నిర్మించారు. అయితే, దీని నాణ్యతపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ప్రజా పనుల శాఖ మంత్రిగా ఉన్న పర్వేశ్ వర్మ రోడ్డు తనిఖీ చేపట్టేందుకు వెళ్లారు.

- మిగతా 2లో



## కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం



- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం
- కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలన్న పల్లా
- గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
- అనుకూలమైన అభ్యర్థులను గుర్తించాలని సమావేశంలో కీలక నిర్ణయం
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు

- మిగతా 2లో

## విమర్శల ఎఫెక్ట్.. వెనక్కి తగ్గిన విజయ్..

### లా అండ్ ఆర్డర్ శాఖకు ఆర్టీఐ మినహాయింపు ఉత్తర్వు రద్దు

**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వం పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) శాఖను సమాచార హక్కు చట్టం పరిధి నుంచి మినహాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వును తమిళనాడు ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ప్రతిపక్షాలు, సీపీఎం సహా పలు వర్గాల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో ఇవాళ(సెప్టెంబర్ 27) ఈ నిర్ణయం తీసుకుంది.

- మిగతా 2లో






## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు..

# 25 మూసివేత

- రాష్ట్రవ్యాప్తంగా హోటళ్లపై ఆహార భద్రతాధికారుల దాడులు
- నిబంధనల ఉల్లంఘన కారణంగా 25 హోటళ్ల మూసివేత
- మొత్తం 66 సంస్థల్లో తనిఖీలు, 30 చోట్ల కేసులు నమోదు
- మరో 45 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ
- లోపాలు సరిదిద్దుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు

**పెన్ పవర్ డెస్క్:**ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రతా విభాగం అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తీవ్రమైన

- మిగతా 2లో

## గుంటూరులో వ్యభిచార ముఠా గుట్టురట్టు..

### నిర్వాహకురాలితో సహా ఐదుగురి అరెస్ట్

- గుంటూరులో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి
- నిర్వాహకురాలితో పాటు మొత్తం ఐదుగురు అరెస్ట్
- వాట్సాప్ ద్వారా ఫొటోలు పంపి విటులను ఆకర్షిస్తున్నట్లు గుర్తింపు
- నిందితుల నుంచి 5 సెల్ ఫోన్లు స్వాధీనం
- అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

- మిగతా 2లో






## వాయుగుండం పోయె.. సూరీడు మంటల మొదలయ్యె

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో నేడు అక్కడకక్కడ వానలు పడతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయుగుండం బలహీనపడటంతో కొంత వరకూ వానలుతగ్గే అవకాశముంది. అదే సమయంలో ఉష్ణోగ్రతలు కూడా మళ్లీ పెరిగే అవకాశముంది. అలాగే ఉక్కపోత కూడా మొదలవుతుందని అంటున్నారు. రాబోయే రెండు రోజులలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లో వాయుగుండం ప్రభావం క్రమంగా బలహీనపడుతున్నప్పటికీ, అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.అయితే ఎక్కడా భారీ వర్షాలు మాత్రం నమోదయ్యే అవకాశాలు లేవని మాత్రం చెప్పింది. అదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశముంది. గంటకు నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయనున్నట్లు తెలిపింది.

**వాయుగుండం బలహీనపడటంతో...**

ఆంధ్రప్రదేశ్ వాతావరణం కూడా భిన్నమైనదిగా ఉండనుంది. వాయుగుండం ప్రభావం తగ్గడంతో కొంత మేరకు వానలు తగ్గుతాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తరాంధ్రలో మాత్రం మోస్తరు వానలు పడతాయని చెప్పింది. ఇప్పటికే ఉత్తరాంధ్రలో నదులు, వాగులు ఉప్పొంగుతున్నాయి. ఒడిశా రాష్ట్రం నుంచి వస్తున్న వరదల కారణంగా నాగావళి వంటి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంట నష్టం కూడా తీవ్రంగా జరిగింది. కోస్తాంధ్ర తీరం వైపు ఉన్న వాయుగుండం ప్రభావం క్రమంగా బలహీనపడుతోంది. అయిన ప్పటికీ ఉత్తర కోస్తా మరియు కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాయలసీమ జిల్లాల్లో మాత్రం తేలికపాటి జల్లులు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

**అక్కడకక్కడ వానలు...**

తెలంగాణలో నేడు అక్కడకక్కడ వానలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బలమైన గాలులు వీస్తాయని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని అంచనా. రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి.సెప్టెంబర్ 27 తర్వాత నుంచి రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే కొంత ఉక్కపోత మొదలయింది. పగటి ఉష్ణోగ్రతలు కూడా పెరిగాయి. ఎల్ నినో ప్రభావంతో ఇక ఉష్ణోగ్రతలు మరింతగా పెరుగుతాయన్న అంచనాలు వినపడుతున్నాయి.

# గుంటూరులో వ్యభిచార ముఠా గుట్టురట్టు..

గుంటూరు నగరంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఓ వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. వాట్సాప్ ద్వారా విటులను ఆకర్షిస్తూ హైటెక్ పద్ధతిలో దందా నిర్వహిస్తున్న ఇంటిపై దాడి చేసి, నిర్వాహకురాలితో సహా మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, ఎస్బీ డీఎస్పీ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ సీఐ పర్యవేక్షణలో పోలీసులు వ్యభిచార కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భారత్‌పేట 7వ లైన్‌లో ఒక ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) సిబ్బంది, అరండల్‌పేట ఎస్ఐ అశోక్ బృందంతో కలిసి ఆదివారం మధ్యాహ్నం 12:45 గంటల సమయంలో ఆ ఇంటిపై సంయుక్తంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో వ్యవస్థీకృతంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఇంట్లో ఉన్న నలుగురు మహిళలతో పాటు, ఒక విటుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి నుంచి 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గోరంట్లకు చెందిన పి. సాయి లక్ష్మి అలియాస్ అంజలి ఈ దందాకు నిర్వాహకురాలిగా వ్యవహరిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. విటులను ఆకర్షించేందుకు ఆమె వాట్సాప్ ద్వారా యువతుల ఫొటోలు పంపి డీల్స్ కుదుర్చుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. అదుపులోకి తీసుకున్న ఐదుగురిని తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల కోసం అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు. స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఒకటి కాదు రెండు సార్లు మొజ్తబాపై దాడులు..

- మొదటి పేజీ తరువాయి

తొలుత వార్తలు వచ్చినప్పటికీ.. దాడుల నుంచి ఆయన త్రుటిలో బయటపడినట్లు ఇరాన్ వెల్లడించింది. ఫిబ్రవరిలో జరిగిన ఈ ఘటన గురించి ఇరాన్ అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ సభ్యుడు మొహ్సెన్ హెయ్‌దరీ తాజాగా కీలక విషయాలు వెల్లడించారు. తమ అగ్రనేతపై దాడి జరిగింది ఒకసారి మాత్రమే కాదని.. రెండు సార్లు అమెరికా ఆయనను లక్ష్యంగా చేసుకుందని తెలిపారు. 'అలీ ఖమేనీ సహా కీలక నేతలు ఓ భవనంలో సమావేశమైన సమయంలో అమెరికా దాడులు (ఖూ ర్‌తీఅనెవం) చేసింది. ఈ ఘటనలో మాజీ సుప్రీం నేత ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన మొజ్తబాను వైద్యం కోసం వెంటనే ఓ ఆస్పత్రికి తరలించాం. అనంతరం అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఆ ఆస్పత్రిపై కూడా విరుచుకుపడ్డారు. దీంతో అది పూర్తిగా ధ్వంసమయ్యింది. కొన్ని గంటల పాటు శ్రమించి మా బలగాలు శిథిలాల నుంచి మొజ్తబాను బయటకు తీశారు. కొన ఊపిరితో ఉన్న ఆయనను మరో సురక్షిత ప్రాంతానికి తరలించి చికిత్స అందించాం. బహిరంగంగా ప్రకటించే వరకు.. ఆయనను తదుపరి సుప్రీంగా ఎన్నుకున్న విషయం కూడా మొజ్తబాకు తెలియదు. తర్వాత దానిని ఆయన అంగీకరించక తప్పలేదు.

ఇరాన్‌కు కొత్త నాయకుడిని ఎన్నుకోవడానికి నియమించిన కమిటీ నేతలను కూడా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యం చేసుకున్నాయి. వారు తరచూ సమావేశమయ్యే ఖోమ్ సెక్రటేరియట్‌పై దాడి చేశాయి. దీంతో వారిలో 8మంది ప్రాణాలు కోల్పోయారు. మొజ్తబా (వీశీయ్ఖుఖ్ఖ ఖష్ఘుఎవఅవఅ)ను సుప్రీం నేతగా ఎన్నుకోవడానికి రూపొందించిన నివేదికలు, సిఫార్సులు కాలి బూడిదయ్యాయి. అదే సమయంలో ఆయనను సుప్రీంగా ఎన్నుకోవద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. అయినప్పటికీ మొజ్తబానే దేశాన్ని ముందుకు నడిపించగలడని భావించి మా నాయకుడిగా ఎన్నుకున్నాం' అని మొహ్సెన్ హెయ్‌దరీ ఖతార్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

# డిజిటల్ అరెస్టులపై సీబీఐ ఉక్కుపాదం.. 10 రాష్ట్రాల్లో సోదాలు.. ఇద్దరు అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

గుజరాత్‌కు చెందిన రూ.11.42 కోట్ల భారీ డిజిటల్ అరెస్ట్ కేసుకు సంబంధించి 10 రాష్ట్రాల్లోని 22 ప్రాంతాల్లో సీబీఐ శనివారం విస్తృత సోదాలు నిర్వహించి, ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

**మూడు నెలల పాటు డిజిటల్ అరెస్ట్:**

ఈ కేసులో సైబర్ నేరగాళ్లు పోలీసు అధికారులు, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులమంటూ బాధితుడిని నమ్మించి, ఏకంగా మూడు నెలల పాటు 'డిజిటల్ అరెస్ట్' పేరుతో భయభ్రాంతులకు గురిచేశారు. ఆపై తమ ఆధీనంలో ఉన్న వివిధ బ్యాంక్ ఖాతాలకు రూ. 11.42 కోట్లు బదిలీ చేయించుకున్నారు. కేసు నమోదు చేసుకున్న సీబీఐ రంగంలోకి దిగింది. సోదాల అనంతరం ఈ సైబర్ ముఠాలో కీలక పాత్ర పోషించిన హిమాంశు ప్రసాద్, యూనిస్ బిశ్వాస్ అనే ఇద్దరు నిందితులను సీబీఐ అరెస్ట్ చేసింది. వీరు 'ఏ/ం Hexaquest Global Pvt. Ltd' కంపెనీ బ్యాంక్ ఖాతాను ఉపయోగించి బాధితుడి నుంచి రూ. 2.5 కోట్లు పొందినట్లు, నిధులను ఇతర ఖాతాలకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. సోదాల్లో

కీలక బ్యాంకింగ్ పత్రాలు, డిజిటల్ పరికరాలు, మోసపూరిత చాటింగ్‌లు, ఏపికె ఫైళ్లను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**సీబీఐ ముమ్మర చర్యలు:**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ సైబర్ నేర ముఠాలపై కఠిన చర్యలు చేపడుతోంది. ఆపరేషన్ చక్ర-ఎ× లో భాగంగా గత 30 రోజుల్లో సీబీఐ 22 రాష్ట్రాల్లో 142 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించి

17 మంది నిందితులను అరెస్ట్ చేసింది. ఈ సందర్భంగా సీబీఐ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. పోలీసులు, సీబీఐ లేదా ఇతర ప్రభుత్వ సంస్థలేవీ ఎవరినీ ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా డిజిటల్ అరెస్ట్ చేయవని, డబ్బులు డిమాండ్ చేయవని స్పష్టం చేసింది. ఇలాంటి నకిలీ కాల్స్ వస్తే వెంటనే కట్ చేసి 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సీబీఐ కోరింది.

# విమర్శల ఎఫెక్ట్.. వెనక్కి తగ్గిన విజయ్..

## లా అండ్ ఆర్డర్ శాఖకు ఆర్టీఐ మినహాయింపు ఉత్తర్వు రద్దు

- మొదటి పేజీ తరువాయి

సెప్టెంబర్ 21న మానవ వనరుల నిర్వహణ శాఖ జారీ చేసిన ఉత్తర్వులో లా అండ్ ఆర్డర్ శాఖను ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ సంస్థగా పేర్కొంటూ ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 24(4) కింద మినహాయింపు కల్పించారు. అయితే ఈ నిర్ణయంపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. లేటెస్ట్ గా మానవ వనరుల నిర్వహణ శాఖ మరో ఉత్తర్వు జారీ చేసి.. సెప్టెంబర్ 21న ఇచ్చిన మినహాయింపు ఉత్తర్వు రద్దయిందని స్పష్టం చేసింది. దీంతో పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) శాఖకు ఆర్టీఐ మినహాయింపు ఇక వర్తించదు.పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) శాఖ పరిధిలో సామాజిక, కుల ఘర్షణలు, రాజకీయ ఆందోళనలు, నిర్బంధ నిర్బంధాలు, కస్టడీ మరణాలు, పోలీసులపై వేధింపులు, హింస ఆరోపణలు వంటి కీలక అంశాలు ఉంటాయి.ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 24 ప్రకారం ప్రభుత్వం నిర్దిష్ట ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ సంస్థలకు మినహాయింపు ఇవ్వవచ్చు. అయితే అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారానికి పరిమిత మినహాయింపులు మాత్రమే ఉంటాయి.

ఈ ఉత్తర్వుపై సీపీఎం ఎంపీ ఎస్. వెంకటేశన్ తీవ్రంగా స్పందించారు. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన అంశాలను ఆర్టీఐ పరిధి నుంచి తప్పించడం వల్ల ప్రభుత్వ చర్యలపై ప్రజల పర్యవేక్షణ తగ్గుతుందని ఆయన ఆరోపించారు.కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థుల అరెస్టులు, నిరసనల అణచివేత, కస్టడీ మరణాలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ.. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎంకే ప్రతినిధి శరవణన్ కూడా ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రాష్ట్రంలోని నేరాల గణాంకాలపై ప్రశ్నలు అడగకుండా ఉండేందుకే ఈ మార్పు తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు.

ప్రస్తుతం సెప్టెంబర్ 21న జారీ చేసిన ఆర్టీఐ మినహాయింపు ఉత్తర్వు రద్దు కావడంతో పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) శాఖకు సంబంధించిన సమాచారంపై ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తులు చేసుకునే అవకాశం కొనసాగుతుంది.

## ఆ రెండు పార్టీలతో నష్టమే..

- మొదటి పేజీ తరువాయి

దృష్ట్యా మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆయన ఆహ్వానించారు.ఇప్పటికే విజయవాడ, అనంతపురంలో నిర్వహించిన ప్రెస్‌మీట్ల ద్వారా 10 ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచినట్లు ఆయన గుర్తుచేశారు. తాజాగా విశాఖ సమావేశంలో మరో 5 కొత్త ప్రతిపాదనలను ముందుకు తేనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విజయసాయి రెడ్డి తన సోషల్ మీడియా ఖాతాలో ఓ ప్రకటన విడుదల చేశారు.

## దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు..

- మొదటి పేజీ తరువాయి

సభలో ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ తన పాలనలో కుంభకోణాలు తప్ప ఇంకేమీ చేయలేదని విమర్శించారు. మరోవైపు.. గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారని అన్నారు. అర్థరహితంగా మాట్లాడే హస్తం పార్టీని.. వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చకు రావాలని సవాలు చేయాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

"2014లో మోదీ ) అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. రైల్వే వ్యవస్థలో అనేక కొత్త సదుపాయాలను కల్పించి, దానిని ఆధునికీకరించారు. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, రాపిడ్ రైల్ సిస్టమ్, అత్యాధునిక స్టేషన్లకు శ్రీకారం చుట్టారు. హైడ్రోజన్‌తో నడిచే రైలును ప్రారంభించడం ద్వారా.. ప్రపంచంలో ఆ సాంకేతికత కలిగిన నాలుగు దేశాల సరసన భారత్‌ను నిలిపారు. ముంబయి నుంచి వడోదర వరకు మొట్టమొదటి లాంగ్ డబుల్ స్టాక్ కంటైనర్ రైలు ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. 11 వేల కిలోమీటర్ల రైలు కారిడార్‌ను నాలుగు ట్రాక్‌ల నెట్‌వర్క్‌గా మార్చుతున్నాం" అని అమిత్ షా తెలిపారు.

**ఉగ్రవాదాన్ని ఉపేక్షించబోం.. 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ**

"2015-16లో రైల్వేలు 293 కోట్ల లీటర్ల డీజిల్‌ను వినియోగించాయి. 2024-25 నాటికి అది 108 కోట్ల లీటర్లకు తగ్గింది. 2030 నాటికి సున్నాకి తగ్గిస్తాం. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది. 2010-11లో ఏటా కేవలం 75 కి.మీ. మేర రైల్వే మార్గాల విద్యుదీకరణ జరగగా.. 2023-24 నాటికి ఆ సంఖ్య 7,188 కి.మీ.కి పెరిగింది. 99.6 శాతం రైల్వే నెట్‌వర్క్ విద్యుదీకరణ పూర్తయ్యింది" అని అమిత్ షా వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఈ కొత్త రైలు ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్), డీజిల్ రెండింటిపై నడుస్తుంది. డీజిల్ వినియోగంలో సుమారు 40 శాతాన్ని ఎల్ఎన్‌జీతో భర్తీ చేస్తుంది. డీజిల్ వినియోగం, ఇంధన ఖర్చులు, ఉద్గారాలను తగ్గించడమే లక్ష్యంగా దీన్ని ప్రవేశపెట్టారు.

## సహనం కోల్పోయిన మంత్రి.. ప్రతిపక్ష ఎమ్మెల్యే సహాయకుడిపై దాడి

- మొదటి పేజీ తరువాయి

స్థానిక ఆప్ ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ కూడా ఆయనతో ఉన్నారు.మంత్రి ఎదుటే.. ఎమ్మెల్యే జర్నైల్ రోడ్డును చేత్తోనే తవ్వి ఓ పెళ్లను బయటకు తీశారు. 'చూశారా? మంత్రి గారూ.. మీరు ఎంత నాసిరకంగా రోడ్డు వేయించారో' అంటూ ఆయనకే చూపించారు. 'గత 15 ఏళ్లుగా మీరు అధికారంలో ఉన్నారు కదా.. అప్పుడు మీరు చేయలేని పని మేం చేశాం సంతోషించు' అని మంత్రి చెబుతుండగా.. 'అయితే.. కనీసం 15 రోజులైనా పూర్తవకుండానే చెడిపోయేంత నాసిరకంగా వేస్తారా?' అని ఎమ్మెల్యే ఎదురు ప్రశ్నించారు. ఆయన్ని సముదాయిస్తూ.. మంత్రి ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. రోడ్డు పెళ్లను చేత్తో పట్టుకొని ఎమ్మెల్యే ఆయన్ని అనుసరించారు. ఎదురుగా.. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు ఫోన్‌లో ఈ ఘటనను రికార్డు చేస్తున్నాడు. సహనం కోల్పోయిన మంత్రి ఫోన్‌ను పక్కకు నెట్టేసి.. అతడి చెంపపై కొట్టారు. అతడు కూడా మంత్రి మీదకి దూసుకెళ్లడంతో.. పోలీసు సిబ్బంది పక్కకి తీసుకెళ్లిపోయారు. అక్కడున్న ఆప్ నేతలు, కార్యకర్తలు మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**అందుకే కొట్టా: మంత్రి పర్వేశ్ వర్మ**

ఈ ఘటనపై మంత్రి పర్వేశ్ వర్మ స్పందిస్తూ.. తన చర్యను సమర్థించుకున్నారు. తిలక్‌నగర్ వెళ్లగానే.. ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ తన అనుచరులతో అక్కడికి వచ్చి రాద్ధాంతం చేశారని అన్నారు. వారిలో ఒకరు తన కుటుంబ సభ్యులను దూషించాడని.. అందుకే కోపంతో కొట్టానని చెప్పారు. తన స్థానంలో ఎవరున్నా.. అదేపని చేస్తారని సమర్థించుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఎక్స్‌లో పోస్టు చేశారు. మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు.. 25 మూసివేత

- మొదటి పేజీ తరువాయి

ఉల్లంఘనలు బయటపడటంతో 25 సంస్థలను తక్షణమే మూసివేయించారు.రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఏకకాలంలో 66 హోటళ్లు, ఇతర ఆహార విక్రయశాలల్లో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల వివరాలతో కూడిన నివేదికను వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌కు అధికారులు సమర్పించారు. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్, ఆహార భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్ సి. అరుణ్ బాబు పర్యవేక్షణలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. జాయింట్ ఫుడ్ కంట్రోలర్ బి. శ్రీనివాస్ నేతృత్వంలోని బృందాల్లో 40 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, 13 మంది అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు పాల్గొన్నారు.నిబంధనలు పాటించని కారణంగా మూసివేసిన వాటిలో అనకాపల్లిలోని ఓ ధాబా, నెల్లూరు జొన్నవాడ రోడ్డులోని మరో ధాబా, నెల్లూరు ట్రంక్ రోడ్డులోని ఓ హోటల్, విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని టిఫిన్ సెంటర్, తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ భోజనశాల ఉన్నాయి.వీటితో పాటు, స్వల్ప ఉల్లంఘనలు గుర్తించిన మరో 45 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. వివిధ రకాల నిబంధనల ఉల్లంఘనల కింద మొత్తం 30 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మూసివేసిన హోటళ్ల యాజమాన్యాలు ఆహార భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన మార్పులు చేసుకోవాలని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాతే తిరిగి తెరుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులోనూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక..కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 27,**

సెప్టెంబర్ 28వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఎన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

## ప్రతి ఇన్‌ఫ్లుయెన్సర్ గుంటూరు కోసం ఒక అవగాహన వీడియో చేయాలి ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు: పెన్ పవర్, సెప్టెంబర్, 27,**

నగర అభివృద్ధి, ప్రజల్లో చైతన్యం పెంపొందించడంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు కీలక పాత్ర పోషించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. శనివారం తన నివాసంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో ఎమ్మెల్యే ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలోని సమస్యలు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అంశాలపై ఇన్‌ఫ్లుయెన్సర్ల నుంచి ఎమ్మెల్యే సలహాలు, సూచనలు స్వీకరించారు.

గుంటూరు నగరాన్ని మరింత పరిశుభ్రంగా, క్రమబద్ధంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో కూడా బాధ్యత, అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని గళ్ళా మాధవి అన్నారు. సోషల్ మీడియా ద్వారా ఇప్పటికే ఎంతో మందికి చేరువైన ఇన్‌ఫ్లుయెన్సర్లు ప్రజా చైతన్యంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి ఇన్‌ఫ్లుయెన్సర్ తాను రూపొందించే వీడియోల్లో కనీసం ఒక వీడియోను గుంటూరు నగర అభివృద్ధి, ప్రజా సమస్యలు, సామాజిక బాధ్యతపై రూపొందించాలని ఎమ్మెల్యే




కోరారు. వ్యక్తులను విమర్శించడం లేదా లక్ష్యంగా చేసుకోవడం కాకుండా, సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించేలా, ప్రజల్లో సానుకూల మార్పు తీసుకువచ్చే విధంగా వీడియోలు ఉండాలని సూచించారు.సమావేశంలోఇన్‌ఫ్లుయెన్సర్లు ప్రస్తావించిన సమస్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ, వాటి పరిష్కారానికి కాలపరిమితితో చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాధ్యమైన సమస్యలను వచ్చే మూడు నెలల్లో పరిష్కరించే దిశగా కృషి చేస్తానని చెప్పారు. మూడు నెలల అనంతరం మరోసారి ఇన్‌ఫ్లుయెన్సర్లతో సమావేశమై సమస్యల



పరిష్కారంపై పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు.

యువతకు దిశానిర్దేశం, చిన్నారుల అభివృద్ధి, ప్రజల్లో సామాజిక అవగాహన పెంపొందించే కార్యక్రమాల రూపకల్పనలో ఇన్‌ఫ్లుయెన్సర్ల సహకారం అవసరమని గళ్ళా మాధవి పేర్కొన్నారు. గుంటూరు అభివృద్ధి, ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని ఆమెపిలుపునిచ్చారు.

## ఈ నెల 28న ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, పెన్ పవర్, సెప్టెంబర్, 27,**



జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను సెప్టెంబర్ 28 సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పరిష్కార ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వ్యక్తిగతంగా హాజరై అర్జీ సమర్పించలేని ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## కొంకేపూడి--ఈదుమూడి బీటీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం



**పెడన,పెన్ పవర్, సెప్టెంబర్ 27**

పెడనమండలంకొంకేపూడిగ్రామంలో కొంకేపూడి--ఈదుమూడి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. శాసనసభ నిధుల ద్వారా రూ.204 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రహదారి నిర్మాణానికి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల మెరుగుదల, ప్రజల రాకపోకలకు ఇబ్బందుల తొలగింపు లక్ష్యంగా ఈ రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. కొంకేపూడి--ఈదుమూడి మధ్య రాకపోకలు సాగించేప్రజలు,రైతులు,విద్యార్థులు, వ్యాపారులకు ఈరహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఇప్పటివరకు రహదారి పరిస్థితుల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు నిర్మాణం పూర్తయిన అనంతరం తగ్గనున్నాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించే రైతులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.కార్యక్రమంలోమండ పార్టీ అధ్యక్షుడు లపాటి వీర ప్రసాద్, కొంకేపూడి పిఎసిఎస్ చైర్మన్ కట్ట నాగరాజు , టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట భద్రత రౌడీషీటర్లు, పాత నేరస్థులపై నిరంతరం పర్యవేక్షణ: ఎస్పీ ఉమామహేశ్వర్



**చీరాల, సెప్టెంబర్ 27 (పెన్ పవర్):**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతవాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు.

చీరాల మున్సిపాలిటీ పరిధిలోని అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు ఆదివారం చీరాల సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని ఎస్పీ సందర్శించారు. అనంతరం చీరాల మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల భద్రతపై సమీక్షించారు.

మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ అధికారులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. పేరాల ఏఆర్ఎం హైస్కూల్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోని అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా సమస్యాత్మక ప్రాంతాలను ముందస్తుగా గుర్తిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వార్డులను క్రమం తప్పకుండా సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచామని, వారు ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు గ్రామాలను సందర్శించడం, పోలీస్ స్టేషన్ల పనితీరును సమీక్షించడం, స్థానిక పరిస్థితులను అంచనా వేయడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. తాను కూడా ఆకస్మికంగా వివిధ ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్, చీరాల వన్‌టౌన్ సీఐ సోమశేఖర్, టూటౌన్ సీఐ శశికుమార్, చీరాల రూరల్ సీఐ సుధాకర్, వన్‌టౌన్, టూటౌన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1 మధ్యాహ్నం నుండి పింఛన్ల పంపిణీ జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ

**గుంటూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 27 :**



జిల్లాలో అక్టోబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం నుండి జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా, అక్టోబర్ 1వ తేదీ ఉదయం బ్యాంకుల నుండి నగదు తీసి (విత్ డ్రా), అదే రోజు మధ్యాహ్నం నుండి పంపిణీ చేస్తారన్నారు. అక్టోబర్ 1వ తేదీన పింఛను తీసుకోలేని వారికి అక్టోబర్ 3వ తేదీన అందజేస్తారని చెప్పారు. ఎస్.జీ.ఎస్.డబ్ల్యు, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకుల నుండి నగదు పొందడం, సిబ్బందిని మ్యాపింగ్ చేయడం, పంపిణీ సక్రమంగా, సాఫీగా జరుగుటకు సరైన పర్యవేక్షణ, కార్యాచరణ తయారు చేసి సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి చిలకలూరిపేట అర్బన్ సీఐ పి. రమేష్

**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**

పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహల్లి ఆదేశాల మేరకు చిలకలూరిపేట పట్టణంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు అర్బన్ సీఐ పి. రమేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎన్.ఆర్.టి సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, చౌత్రా సెంటర్, కళామందిర్, క్లాక్ టవర్ సెంటర్ మీదుగా పురుషోత్తపట్నం అడ్డ రోడ్డు వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర సాగింది. ఈ సందర్భంగా సీఐ రమేష్ మీడియాతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హత్యలు, దాడుల కన్నా రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అయినా ప్రజల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం వంటి నిర్లక్ష్యపు




చర్యల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం, ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలు ఇకనైనా పరిస్థితులను అర్థం చేసుకుని తమ బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సీఐ రమేష్ విజ్ఞప్తి చేశారు.

## గుంటూరు నగరానికి సరికొత్త అందాలు కమిషనర్ కె. మయూర్ అశోక్







**గుంటూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 27:**

గుంటూరు నగర సుందరీకరణకు నగర పాలక సంస్థ మరో ముందడుగు వేసింది. నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు ప్రజల్లో నగరంపై ప్రేమ, గర్వభావాన్ని పెంపొందించేలా 'ఐ లవ్ గుంటూరు', 'మన గుంటూరు' పేర్లతో ప్రత్యేక ఆహ్వాన బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు.

నగరంలోని 8 ప్రధాన ప్రాంతాల్లో ఈ ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. నగర ప్రవేశ మార్గాలు, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాలను ఇందుకోసం ఎంపిక చేసినట్లు తెలిపారు.తొలి దశలో గాంధీ పార్క్ ప్రధాన గేట్ వద్ద బోర్డు ఏర్పాటుతో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అలాగే గుంటూరు ప్రత్యేకత అయిన మిర్చి ప్రాధాన్యతను చాటిచెప్పేలా పొన్నూరు రోడ్డు ప్రవేశ మార్గంలో 'గుంటూరు -- చిల్లీస్ సిటీ ఆఫ్ ఇండియా' పేరుతో ప్రత్యేక ఆహ్వాన బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఆటోనగర్ వై-జంక్షన్, నంది వెలుగు ఆర్ఓబీ వద్ద మానస సరోవరం పార్క్, గుజ్జనగుండ్ల జంక్షన్, అమరావతి రోడ్డు, కోరిటెపాడు పార్క్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో కూడా ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.రాత్రి వేళల్లో ఆకట్టుకునే లైటింగ్, వినూత్న డిజైన్లతో ఈ బోర్డులు పర్యాటకులు, స్థానికులకు ప్రత్యేక సెల్ఫీ పాయింట్లుగా నిలిచేలా రూపొందిస్తున్నట్లు చెప్పారు. నగర సుందరీకరణతో పాటు గుంటూరుకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. నగర అందాలను మరింత పెంచే ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, ఏర్పాటు చేసిన బోర్డులను సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ కె. మయూర్ అశోక్ కోరారు.

# గుంటూరు--మాచర్ల మార్గంలో ప్రైవేట్ బస్సుల దుస్థితి

## ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ బస్సు నిర్వాహకులు!





**గుంటూరు: పెన్ పవర్, సెప్టెంబర్, 27,**

గుంటూరు నుంచి మాచర్లకు రాకపోకలు సాగించే కొన్ని ప్రైవేట్ బస్సుల పరిస్థితి ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తోంది. బస్సులు ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడం, తరచూ సాంకేతిక సమస్యలకు గురికావడం, టైర్లు పగిలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రయాణికుల భద్రతను పట్టించుకోకుండా బస్సులను నడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రయాణ సమయంలో టైర్లు పగిలిపోవడం వంటి ఘటనలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బస్సుల ఫిట్‌నెస్, టైర్ల పరిస్థితి, నిర్వహణ ప్రమాణాలను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ బస్సులపై చర్యలు తీసుకుని, ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా బస్సుల నిర్వహణ కొనసాగితే తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు. సంబంధిత రవాణా అధికారులు తక్షణమే స్పందించి గుంటూరు--మాచర్ల మార్గంలోని ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

# కడపలో28,29,30తేదీల్లోసీపీఐ రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలు

## జంగాల అజయ్ కుమార్

**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 27,**

సీపీఐ రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలను కడప నగరంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం గుంటూరు సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్ లో ఆయన మాట్లాడారు. 28వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశాల్లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు కె.రామకృష్ణ, పల్లా వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ఎన్నికల కమిషన్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కడపలో జరిగే ప్లీనరీ సమావేశాల్లో ప్రజా సమస్యలు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఆటో



కార్మికుల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తుందని జంగాల అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ





**గుంటూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 27 :**

తెనాలిమండలం బుర్రిపాలెంలో అక్టోబర్ 4వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ లతో కలిసి జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఆదివారం పరిశీలించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బుర్రిపాలెంలో ప్రారంభించనున్నారు. 3డీ సాంకేతికతతో ఇళ్లను బుర్రిపాలెంగ్రామంలో నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ ఆర్. శ్రీనివాస మూర్తి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టుడైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# కొంకేపూడి--ఈదుమూడి బీటీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**పెడన,పెన్ పవర్, సెప్టెంబర్ 27**

పెడన మండలం కొంకేపూడి గ్రామంలో కొంకేపూడి--ఈదుమూడి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. శాసనసభ నిధుల ద్వారా రూ.204 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రహదారి నిర్మాణానికి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల మెరుగుదల, ప్రజల రాకపోకలకు ఇబ్బందుల తొలగింపు లక్ష్యంగా ఈ రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. కొంకేపూడి--ఈదుమూడి మధ్య రాకపోకలు సాగించే ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఇప్పటివరకు రహదారి పరిస్థితుల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు నిర్మాణం పూర్తయిన అనంతరం తగ్గనున్నాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించే రైతులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు



వెల్లడించారు.రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.కార్యక్రమంలోమండ పార్టీ అధ్యక్షుడు లపాటి వీర ప్రసాద్, కొంకేపూడి పిఎసిఎస్ చైర్మన్ కట్ట నాగరాజు , టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**

పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి ఆదేశాల మేరకు, రాబోవు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఆదివారం చిలకలూరిపేట పట్టణంలోని రౌడీ షీటర్లకు చిలకలూరిపేట పట్టణ పోలీసు స్టేషన్ నందు సీఐ రమేష్ కౌన్సెలింగ్ ఇచ్చారు.



ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ, షీట్ ఉన్న వారు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, గొడవలు, అల్లర్లు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అవసరమైతే వారిపై పీడీ యాక్ట్ కేసు పెట్టి, పట్టణ బహిష్కరణ కూడా చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని రౌడీ షీటర్లకు పోలీసులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజాసేవలో ముందుండటం అభినందనీయం తాళ్ళ వెంకటేష్ యాదవ్,

**గుంటూరు: పెన్ పవర్, సెప్టెంబర్, 27,**

ప్రజాసేవే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ విజేత స్కూల్ అధినేత శ్రీహరి ఆధ్వర్యంలో గుంటూరులో మెగా హెల్త్ అండ్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై రక్తదానం, ఆరోగ్య సేవల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విజేత డెంటల్ కేర్ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ వెంకటేష్ యాదవ్, శ్రీ వల్లూరి జయ ప్రకాష్ ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డెంటల్ కేర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. అలాగే తాళ్ళ వెంకటేష్ యాదవ్, వల్లూరి జయ ప్రకాష్, గాదె వేంకటేశ్వర రావు, ఎస్పీ సాహెబ్





తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా రక్తదాన కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. సేవా కార్యక్రమాలకు ప్రజలు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మెగా హెల్త్ అండ్ బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది

# నలంద డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు

**విజయవాడ, పెన్ పవర్,సెప్టెంబర్, 28,**

జిల్లా యువజన సంక్షేమ శాఖ, విజయవాడ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిగే జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ఈ సంవత్సరం నలంద డిగ్రీ కళాశాల, ఎంజీ రోడ్, విజయవాడలో ఈ నెల 29న జరుగుతాయని యు.శ్రీనివాసరావు, ముఖ్య కార్యనిర్వాహణాధికారి, స్టెప్, క్రిషి, విజయవాడ వారు ఒక ప్రకటనలో తెలియజేసి ఉన్నారు. సదరు యువజన ఉత్సవాలలో ఫోక్ సాంగ్, ఫోక్ డాన్స్, వీధి నాటకం మొదలగు గ్రూపు అంశములు మరియు పెయింటింగ్, పోయెట్రీ వంటి వ్యక్తిగత అంశాలలో ఎన్టీఆర్ జిల్లాలోని 15 నుండి 29 ఏళ్ల మధ్య వయసు కలిగిన యువతకు పోటీలు నిర్వహించబడుననికావున సదరు పోటీలలో జిల్లాకు సంబంధించిన అన్ని కళాశాలల యువత, యువజన సంఘాల సభ్యులు, కళాకారులందరూ పాల్గొని ఈ యువజన ఉత్సవాలను






దిగ్విజయం చేయవలసినదిగా కోరడమైనది. జిల్లా స్థాయిలో విజేతలను రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనుటకు పంపడం జరుగుతుందని అదేవిధంగా రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలలో విజేతలైన వారిని 2027, జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు అన్ని ప్రభుత్వ ఖర్చులతో పంపడం జరుగుతుందని తెలిపారు. కావున ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన యువత అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరుతున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.

# బీజేపీ వకాల్తా పుచ్చుకుని మాట్లాడడం సిగ్గు చేటు

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరు

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, ఫ్రెన్ పవర్, సెప్టెంబర్, 27,**

కేంద్ర ఎన్నికల సంఘానికి మద్దతుగా బీజేపీ వకాల్తా పుచ్చుకుని మాట్లాడడం కాదు. ఎన్నికల సంఘం బీజేపీ అనుబంధ సంస్థ కాదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.సీఈసీని కాపాడటం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. సీఈసీని సమర్థించడం కాదు. ఆయన నుంచి సమాధానాలు కోరాలని, బీజేపీ నేతలు రాజకీయ వకాల్తా మానుకుని సీఈసీని సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ పోరాటం పదవుల కోసం కాదని , ప్రతి భారతీయుడి ఓటు కోసం అని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు.

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించడం దేశంపై దాడి కాదు. రాజ్యాంగ సంస్థల జవాబుదారీతనాన్ని కోరడమే నిజమైన దేశభక్తి అని మంత్రి తెలిపారు. ప్రశ్న అడిగితే కుట్ర..సమాధానం కోరితే దాడి అనడం బీజేపీ విధానం అని మంత్రి వ్యాఖ్యానించారు.

ఇద్దరు ఎన్నికల కమిషనర్లు 14 అభ్యంతరాలు నమోదుచేసినట్లుకథనాలువచ్చాయని వివరించారు. అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవమైతే 14 అభ్యంతరాలు ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు.

ఫారం--6 మార్పులు, ఓటరు డేటా కేంద్రీకరణపై సీఈసీ వివరణ ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు.



ఓటర్లపేర్లచేర్పులు,తొలగింపులు,అప్పీళ్లపైఅభ్యంతరాలకుసమాధానంచెప్పాలన్నారు.ఓటరుసాఫ్ట్‌వేర్‌లోమార్పులనుఎవరుఆమోదించారోవెల్లడించాలన్నారుఅన్నీ ఏకగ్రీవమే అనే ఒక్క మాటతో 14 అభ్యంతరాలను చెరిపేయలేరని మంత్రి పేర్కొన్నారు. సుప్రీంకోర్టు పిటిషన్‌లో ఉన్నవి ఆరోపణలు మాత్రమే. ఇంకా నిర్ధారణ కాలేదన్నారు. ఆరోపణలు నిర్ధారణ కాలేదని ప్రజలకు సమాధానం చెప్పకుండా తప్పించుకోలేరని తెలిపారు. విషయం కోర్టులో ఉన్నా ప్రజల పట్ల సీఈసీ జవాబుదారీతనం కొనసాగుతుందని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఓటరు పేరు కంప్యూటర్‌లో ఒక వరుస కాదు. రాజ్యాంగంలో పౌరుడి స్థానం ఉత్తమ్ అన్నారు. సాఫ్ట్‌వేర్ తప్పిదంతో ఓటు హక్కు పోతే అది టెక్నికల్ గ్లిచ్ కాదని, ఒక్క అర్హుడి పేరు తొలగినా ప్రజాస్వామ్యంలో ఒక గొంతు మూగబోయినట్లేని ఉత్తమ్ అన్నారు. పేదలు, వలస కార్మికులు, యువత సాంకేతిక లోపాలకు మూల్యం చెల్లించకూడదన్నారు. పేరు తొలగించిన ప్రతి అర్హుడికీ సులభమైన అప్పీల్ అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత పేరు చేరిస్తే ప్రయోజనం ఏమిటి? అని ఉత్తమ్ ప్రశ్నించారు. సీఈసీని బీజేపీ సమర్థిస్తే సందేహాలు తొలగవన్నారు.సీఈసీ స్వయంగా ఆధారాలతో సమాధానం చెబితేనే ప్రజల విశ్వాసం నిలుస్తుందని ఉత్తమ్ చెప్పారు. విశ్వసనీయమైన వివరణ ఇవ్వలేకపోతే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు.

అవసరమైతే సీఈసీని తప్పుకోవాలని కేంద్ర ప్రభుత్వమే కోరాలని మంత్రి సూచించారు. మా పోరాటం ఒక వ్యక్తిపై కాదు. వ్యవస్థలో పారదర్శకత కోసం అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

ఓటును కాపాడితేనే రాజ్యాంగం నిలుస్తుందని ఉత్తమ్ అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం రాహుల్ గాంధీ వెనక్కి తగ్గరని ఉత్తమ్ తెలిపారు.

ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలపై కాంగ్రెస్ మౌనంగా ఉండదని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**-పాల్గొన్న మంత్రి వివేక్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్**

**హైదరాబాద్, పెన్ పవర్, సెప్టెంబర్, 27,**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం రవీంద్రభారతిలో వెనుకబడిన తరగతుల ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి కో- ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే అనిల్ లు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , దానికి తగ్గట్టుగా మన బీసీ వర్గాలను ఒకటే తాటిపై ఉండి మనకు కావాల్సిన లక్ష్యాలను సాధించుకోవాలన్నారు.



మళ్లీ వచ్చే ఎన్నికల్లో పద్మశాలి కమ్యూనిటీ తరపున ఐదుగురు ఎమ్మెల్యే లను సాధించుకొని మేము అందరం కలిసికట్టుగా ఉన్నామని నిరూపించాలని అని మంత్రి పొన్నం అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బీసీల అందరికీ రోల్ మోడల్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని , ప్రస్తుతం బీసీ మూమెంట్ ను ముందుకు తీసుకెళ్ళడానికి .. మంత్రి పొన్నం, మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ఒక యూనివర్సిటీ కి, హాస్పిటల్ కి ప్రభుత్వం పేరు పెట్టిందని ఆయన గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, హ్యాండ్లూమ్ వైస్ చైర్మన్ జక్కని అనిత, కార్పొరేషన్ ,మెట్టు సాయి కుమార్ , బీసీ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణ, కమర్తపు మురళి, అవ్వారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రబీ సాగుపై నేటి నుంచి రెండు రోజుల జాతీయ సదస్సు
## కేంద్ర--రాష్ట్రాల సమన్వయం బలోపేతమే ప్రధాన లక్ష్యం

**వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి**
**రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, ఉన్నతాధికారులు, ఐసీఏఆర్ ప్రతినిధుల భాగస్వామ్యం**





**న్యూఢిల్లీ,పెన్ పవర్, సెప్టెంబర్ 27**

రబీ సీజన్--2026కు సంబంధించి వ్యవసాయ రంగంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు సెప్టెంబర్ 28, 29 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనుంది. పూసాలోని ఎన్ఏఎస్సీ కాంప్లెక్స్‌లో ఉన్న భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో నిర్వహించే ఈ సదస్సును కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించనున్నారు.

రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, ఐసీఏఆర్ ప్రతినిధులు, వ్యవసాయ రంగానికి చెందిన ఇతర భాగస్వాములు ఈ సదస్సులో పాల్గొని రానున్న రబీ సీజన్‌కు సంబంధించిన ప్రాధాన్యతలు, సన్నద్ధతపై విస్తృతంగా చర్చించనున్నారు.

**కేంద్ర--రాష్ట్రాల సమన్వయంపై దృష్టి**

వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత, సుస్థిరతను పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరిచేందుకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం సదస్సు ప్రధాన లక్ష్యం. ఇటీవల నిర్వహించిన ప్రాంతీయ వ్యవసాయ సదస్సుల ద్వారా వచ్చిన సూచనలు, ఫలితాలను కూడా ఇందులో సమీక్షించనున్నారు.

మొదటి రోజు మూడు ప్రధాన అంశాలపై సమాంతరంగా ప్రత్యేక చర్చలు నిర్వహించనున్నారు. ఆత్మనిర్భరత--పంటల వైవిధ్యీకరణ--ఉత్పత్తి వృద్ధి, సుస్థిరత--వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం--మౌలిక సదుపాయాలు--ఆర్థిక సహాయం--రిస్క్ మేనేజ్‌మెంట్ అంశాలపై చర్చలు జరగనున్నాయి.

పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత, నూనెగింజలు, ఆయిల్‌పామ్, ఉద్యానవన పంటలు, పత్తి, విత్తనాల లభ్యత, విత్తన సరఫరా వ్యవస్థలో సంస్కరణలు, ప్రకృతి వ్యవసాయం, భూసార పరిరక్షణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఎఫ్‌పీఓలకు ఆర్థిక సహాయం, మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్ సంస్కరణలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

అలాగే పీఎం ధన్-ధాన్య కృషి యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, డిజిటల్ వ్యవసాయం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పంటల సంరక్షణ, వ్యవసాయ గణాంకాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు.

**రెండో రోజు రబీ కార్యాచరణపై సమీక్ష**

రెండో రోజు ప్రాంతీయ వ్యవసాయ సదస్సుల నుంచి వచ్చిన ముఖ్యమైన అంశాలతో పాటు మొదటి రోజు జరిగిన చర్చల ఫలితాలను సమీక్షించనున్నారు. రబీ సీజన్ వాతావరణ పరిస్థితుల అంచనా, ఎరువుల లభ్యత, సమతుల్య ఎరువుల వినియోగం, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే, అగ్రిస్టాక్ తదితర అంశాలు ఎజెండాలో ఉండనున్నాయి.

పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత మిషన్, జాతీయ వంటనూనెల మిషన్, పంటలు--విత్తనాల పరిస్థితి, మెరుగైన వంగడాల వినియోగం, పీఎం ధన్-ధాన్య కృషి యోజన, మార్కెటింగ్ సంస్కరణలు, ఆత్మ (ూుహీూ), కృషి విజ్ఞాన కేంద్రాల (ఖఎఖం) ద్వారా వ్యవసాయ ప్రణాళికల రూపకల్పనపై కూడా చర్చించనున్నారు.

**రైతుల సాధికారతకు రోడ్‌మ్యాప్**

రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు తమ రాష్ట్రాల్లోని పరిస్థితులు, అనుభవాలు, ప్రాధాన్యతలు, రబీ సీజన్ సన్నద్ధతకు సంబంధించిన సూచనలను సదస్సులో వెల్లడించనున్నారు. రాష్ట్రాల నుంచి వచ్చే సూచనలు, రెండు రోజుల చర్చల ఫలితాల ఆధారంగా రబీ ప్రచారం--2026కు సమన్వయంతో కూడిన కార్యాచరణ రూపొందించనున్నారు.

ముగింపు సమావేశంలో రబీ పంటల ఉత్పత్తి పెంపు, రైతుల సాధికారతకు పటిష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించనున్నారు. 'ఆత్మనిర్భర భారత్--వికసిత భారత్' లక్ష్యాలకు అనుగుణంగా ఆహార, పోషక భద్రతను సాధించేందుకు అవసరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

# స్టార్ ప్రొడ్యూసర్ ఏఎం రత్నం అతిథిగా ఘనంగా శ్రీ నందు "కాసు" మూవీ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్

**పెన్ పవర్, సెప్టెంబర్ 27**

యంగ్ టాలెంటెడ్ హీరో శ్రీ నందు నటిస్తున్న కొత్త సినిమా "కాసు". ఈ చిత్రంలో ఇందుకుమార్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాను ఎ.కె.ఆర్. డ్రీమ్ పిక్చర్స్ ఎల్ఎల్ పీ బ్యానర్ పై ఇందు కుమార్, నరేంద్ర కొండ నిర్మిస్తున్నారు. పి.ఎస్. హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. స్టార్ ప్రొడ్యూసర్ ఏఎం రత్నం అతిథిగా శనివారం సాయంత్రం హైదరాబాద్ లో "కాసు" సినిమా గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో

వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ అఖిల్ మాట్లాడుతూ – ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. దురాశ, నీతి వంటి అంశాలతో కథ సాగుతుంది. ఈ చిత్రానికి వర్క్ చేసే క్రమంలో ప్రొడ్యూసర్స్ నుంచి పూర్తి సహకారం లభించింది. ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ మిమ్మల్ని బాగా ఆకట్టుకుంటాయి. అన్నారు.

ఎడిటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ – ఇది నాకు ఎడిటర్ గా ఫస్ట్ మూవీ. ఈ కథ మొత్తం చదివాను. చాలా మంచి స్టోరీతో సినిమా చేస్తున్నారు. ఈ మూవీ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది. అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్ విహారి మాట్లాడుతూ – తెలుగు సినిమాను మరింత ముందుకు తీసుకెళ్లే చిత్రమిది. ఇలాంటి మంచి చిత్రానికి మ్యూజిక్ పరంగా ఎంత కాంట్రిబ్యూట్ చేయాలో అంత నా ద్వారా చేశాను. నందుతో నేను వర్క్ చేస్తున్న రెండో చిత్రమిది. ఈ సినిమా టీమ్ అందరికీ మంచి పేరు తీసుకొస్తుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ నరేంద్ర కొండ మాట్లాడుతూ – ఈ చిత్రంలో ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చూపిస్తున్నాం. ప్రేమలో ఉన్న ఒక జంట మధ్య డబ్బు విషయంలో దురాశ అనేది మొదలైతే ఆ రిలేషన్ కు, వారి ప్రేమకు ఎలాంటి ఇబ్బందులు వస్తాయి అనేది మా మూవీలో ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించారు మా డైరెక్టర్ హర్షవర్ధన్. ఆశ, దురాశ, ప్రేమ, డబ్బు పట్ల వ్యామోహం..ఇలాంటి హ్యూమన్ ఎమోషన్స్ అన్నీ కలిస్తే చివరకు కథ ఎలాంటి మలుపులు తిరుగుతుంది అనేది ఈ కాసు చిత్ర నేపథ్యం. కథలోని అంశాలన్నీ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా మా మూవీలో ఉంటాయి. నందు, ఇందుకుమార్ చాలా బాగా నటించారు. ప్రశాంత్ మ్యూజిక్ మా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుంది. అన్నారు.

డైరెక్టర్ పి.ఎస్.హర్షవర్ధన్ మాట్లాడుతూ – ఈ రోజు మా మూవీ ఈవెంట్ కు అతిథిగా వచ్చిన ఎఎం రత్నం గారికి థ్యాంక్స్. ఆయనకు నేను పెద్ద అభిమానిని. మా ప్రొడ్యూసర్స్ నరేంద్ర గారు, ఇందు గారి సపోర్ట్ తో ఈ సినిమా చేస్తున్నాం. ఈ సినిమా కార్డ్ లో పిక్చర్‌శపైత్యం అని వేసుకున్నాను. కథ రాస్తున్నప్పుడే అలా



అనిపించింది. హిల్ స్టేషన్ బ్యాక్ డ్రాప్ లో సాగే బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఇది. ఈ సినిమా నుంచి మరిన్ని అప్డేట్స్ ఇస్తాం. ఒక్కో క్యారెక్టర్ కు ఒక్కో గ్లింప్స్ రిలీజ్ చేయాలనుకుంటున్నాం. కాసు మూవీ వరల్డ్ లోకి మీరంతా వస్తారని నమ్ముతున్నాం. ఈ కథ రాశాక నేను కలిసిన ఒకే ఒక్క హీరో నందు. ఆయన కథ మూడు గంటలు విని చాలా బాగుందని చెప్పారు. నా ఫస్ట్ మూవీ హీరో కాబట్టి నందును మర్చిపోలేను. నాకు సపోర్ట్ గా నిలబడి ప్యాషనేట్ గా వర్క్ చేసిన టీమ్ అందరికీ థ్యాంక్స్. అన్నారు.

అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ ఏఎం రత్నం మాట్లాడుతూ – ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాం. గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ చూస్తుంటే సక్సెస్ మీట్ లా అనిపిస్తోంది. సినిమా మేకింగ్ లో మీరు సంతృప్తి చెందేవరకు రాజీ పడొద్దు. నేను నా మొదటి సినిమా కర్తవ్యం నిర్మిస్తున్నప్పుడు ఆ మూవీ క్లైమాక్స్ షూట్ చేశాక నాకు సంతృప్తి కలగలేదు. ఒక పోలీస్ ఆఫీసర్ నేరస్తులను అరెస్ట్ చేసింది అంతేనా, ఇంకా ఏదో చెప్పాలి సొసైటికి అని మళ్లీ రైటర్స్ ను పట్టుకుని క్లైమాక్స్ చేయించి, షూట్ చేశాం. ఆ సినిమా జాతీయ స్థాయిలో పెద్ద విజయం సాధించింది. నా కెరీర్ లో చిన్న చిత్రంగా మొదలుపెట్టింది 7జి బృందావన్ కాలనీ. ఆ సినిమా గురించి నాకు ఇప్పటికీ ఫోన్స్ వస్తుంటాయి. అదొక కల్ట్, ఎపిక్ మూవీ. ఆ సినిమా సీక్వెల్ ఇప్పుడు చేస్తున్నాం. నేను పెద్ద పెద్ద చిత్రాలు నిర్మించాను. ఏ సినిమా చేసినా మొదటి చిత్రంలా భావించి నిర్మిస్తా. మీరూ అలాగే చేయాలని సలహా ఇస్తున్నా. సినిమా బాగా వచ్చింది అనుకోకుండా బాగా వచ్చేదాకా చేయండి. అన్నారు.

హీరోయిన్, ప్రొడ్యూసర్ ఇందుకుమార్ మాట్లాడుతూ – మా కాసు మూవీ ఎలా ఉంటుంది, మీ కాసులకు ఎంత న్యాయం చేస్తుంది అనేది ముందు ముందు తెలుసుకుంటారు. ఒక పల్లెటూరి నుంచి వచ్చిన అమ్మాయిని నేను. సొసైటీ గురించి ఏమీ తెలియదు. యాంకరింగ్ తో మొదలుపెట్టి ఈ రోజు నిర్మాతగా, హీరోయిన్ గా మీ ముందుకు వస్తున్నా. నేను ఏది చేసినా సంతోషించేది మా నాన్నగారు. ఆయన పేరు మీదే మా మూవీ బ్యానర్ పెట్టుకున్నాను. యాంకరింగ్ కాదు ఇంకా ఏదో చేయాలనే తపనలో ఉన్నప్పుడు హర్షవర్ధన్ ఒక స్టోరీ చెప్పాడు. ఈ కథ ఎంత బాగా నచ్చిందంటే వెంటనే ఏమీ ఆలోచించకుండా బ్యానర్ లాంఛ్ చేశాము. మా ప్రొడ్యూసర్ నరేంద్ర కొండ గారు నాకు ఆ వెంకటేశ్వరస్వామి అని భావిస్తా. నందు బలమైన స్టోరీస్ ఎంచుకుంటాడని అంటారు. కానీ కాసు స్టోరీనే ఆయనను ఎంచుకుంది. ఈ కథలో మరో హీరో ఉంది. అదే మాన్ స్టర్. దాన్ని బాగా చూపించేందుకు ప్రయత్నించాడు మా వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ అఖిల్. మా కాసు నుంచి ఏ అప్డేట్ వచ్చినా మిమ్మల్ని బాగా ఆకట్టుకుంటుంది. అన్నారు.

హీరో శ్రీ నందు మాట్లాడుతూ – నాపై నమ్మకం ఉంచి ఈ చిత్రంలో జై అనే క్యారెక్టర్ ఇచ్చినందుకు మా డైరెక్టర్ హర్షవర్ధన్ కు థ్యాంక్స్ చెబుతున్నా. కాసు లాంటి ప్రపంచంలో నన్ను జై గా చూసినందుకు హ్యాపీగా ఉంది. దండోర, సైక్ సిద్ధార్థ్ తర్వాత నేను చేస్తున్న చిత్రమిది. నా కెరీర్ లో చేస్తున్న బిగ్ బడ్జెట్ మూవీ ఇది. మా ప్రొడ్యూసర్స్ ఈ సినిమాను టెక్నికల్ గా బ్రిలియంట్ గా రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు. సినిమా క్వాలిటీ మీద ఖర్చు చేస్తున్న మా ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్ చెబుతున్నా. డబ్బు సంపాదించడం చేతగాని వాళ్లే డబ్బుతో సంతోషాన్ని కొనలేం అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తుంటారు. డబ్బు మనకు కావాలి. మన వాళ్ల అవసరాలకు కావాలి. అంతే గానీ మనం జబ్బు పడేంతగా డబ్బు కోసం ఆరాటపడొద్దు. మన వాళ్లకు ఏదైనా వస్తే చూసుకునేంత ఉండాలి. డబ్బు జబ్బు కింద మారితే ఏమవుతుంది అనేదే ఈ కాసు సినిమా. ఈ సినిమా ఎంటర్ టైన్ చేస్తూనే సైకలాజికల్ గా మనకొక మంచి మెసేజ్ ఇస్తుంది. ఈ కథ విన్నాక ఈ స్టోరీలోని దురాశ అనే పాయింట్ నన్ను రెండు రోజులు వెంటాడింది. కథ విన్నాక నా దృక్పథంలోనూ మార్పులు వచ్చాయి. ఇదే ఎక్స్‌పీరియన్స్ ఆడియెన్స్ కు కూడా వస్తుందని అనుకుంటున్నా. వివిధ భాషల్లోని టాప్ యాక్టర్స్ మా మూవీలో ఉన్నారు. మా మూవీ మీ అందరికీ నచ్చుతుందని గట్టిగా నమ్ముతున్నాం. అన్నారు.

నటీనటులు – శ్రీ నందు, ఇందు కుమార్, తదితరులు

టెక్నీషియన్స్

---------------------

ప్రొడక్షన్ డిజైన్ – నరహరి వర్మ
కాస్ట్యూమ్ డిజైనర్ – రోజా భాస్కర్
యాక్షన్ మాస్టర్ – రాజేశ్ లంకా
కొరియోగ్రాఫర్ – జె.డి.
ఎడిటర్ – శ్రీనివాస్ బాయినబోయిన
డీవోపీ – శ్యామ్ కె నాయుడు
మ్యూజిక్ – ప్రశాంత్ ఆర్ విహారి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – రూపేష్ మామిళ్లపల్లి
ప్రొడ్యూసర్స్ – ఇందు కుమార్, నరేంద్ర కొండ
స్క్రిప్ట్, డైరెక్షన్ – పి.ఎస్.హర్షవర్ధన్
డిజిటల్ మార్కెటింగ్ – వారే మీడియా
పీఆర్ఓ– సురేష్ (ఎస్ కే మీడియా)

# ఘనంగా గుర్రం జాషువా జయంతి

**పెన్ పవర్, సెప్టెంబర్ 27**

గ్రామీణ హృదయాల్లో కొలువైన కవికోకిల గుర్రం జాషువా అందరికీ ఆదర్శప్రాయుడని నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాత పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నెల్లూరు లోని మినీ టౌనుహాలు నందు గుర్రం జాషువా జయంతి సందర్భంగా కవిసమ్మేళనం, గుర్రం జాషువా స్మారక పురస్కార ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. పురస్కార గ్రహీతలు నాగారెడ్డి విజయ నిర్మల, మీసాల వజ్రమ్మ, ఎమ్. రఘునాథ్ రెడ్డి, కాదంబరి కృష్ణ ప్రసాద్, కువ్వారపు నాగేశ్వరరావు, ఇసనాక దయాకర్ రెడ్డి, డాక్టర్ కుదారి తిరుపాలు, దిండుపాటి జితేంద్ర, దొడ్డోజు విజయ నిర్మల, పాశం కోటేశ్వరమ్మ లను




ఘనంగా అవార్డుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో షేక్ రియాజ్ భాష, అందే శ్రీనివాసులు, కె.మురళీమోహన్ రాజు, డాక్టర్ చీదరాల చెన్నయ్య, రవి




గోగులపల్లి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు అవార్డుల దరఖాస్తుల గడువు పొడిగింపు



**విజయవాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 27:**

జర్నలిజం రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల గడువును అక్టోబర్ 5వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ తెలిపారు.

మొత్తం12విభాగాల్లోజర్నలిస్టుఅవార్డులను అందజేయనున్నారు. వీటిలో కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు రూ.2 లక్షలు, గ్రామీణ జర్నలిజం, మహిళా జర్నలిస్టు, కార్టూనిస్టు, ఉర్దూ జర్నలిస్టు, ఎలక్ట్రానిక్ మీడియా, వీడియో జర్నలిస్టు తదితర విభాగాల్లో ఒక్కో అవార్డుకు రూ.1 లక్ష చొప్పున నగదు పురస్కారం అందజేయనున్నారు.

అయితే వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం, కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు, మద్దూరి అన్నపూర్ణయ్య అవార్డులకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించరు. ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో అవార్డు గ్రహీతలను ఎంపిక చేయనుంది. దరఖాస్తుదారులు తమ సంస్థ, ఉద్యోగం, అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రచురితమైన లేదా ప్రసారమైన కనీసం ఐదు వార్తా కథనాలు, వ్యాసాలు, ఫోటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్‌ను జత చేయాలి.

అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను అక్టోబర్ 5వ తేదీ సాయంత్రం5గంటలలోగా డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ, 2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ--520013 చిరునామాకు పంపాలని అధికారులు సూచించారు. అవార్డుల ఎంపికలో ఎంపిక కమిటీదే తుది నిర్ణయమని, తగిన స్థాయిలో దరఖాస్తులు అందని విభాగాల్లో అవార్డును నిలిపివేసే అధికారం కమిటీకి ఉంటుందని అధికారులు తెలిపారు

# చీరాలలో రోడ్డు ప్రమాదం
## డివైడర్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**మరో ముగ్గురికి స్వల్ప గాయాలు.. ప్రమాదంపై పోలీసుల విచారణ**

**చీరాల, సెప్టెంబర్ 27 (పెన్ పవర్):**

వాడరేవు--పిడుగురాళ్ల హైవేపై ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పిడుగురాళ్ల నుంచి వాడరేవు బీచ్‌కు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న హరీష్‌తో పాటు నవీన్ కుమార్ తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.

ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చీరాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. స్టీరింగ్ పట్టివేయడంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.



# విద్యుత్ ఘాతంతో ఇద్దరి మృతి: బాధిత
## కుటుంబానికి ?50 వేల ఆర్థిక సాయం అందించిన గుండ్రెడ్డి శివ



**చెరువు ఉప్పరపాలెం / పాతపట్నం/ బాపట్ల సెప్టెంబర్ 27 (పెన్ పవర్):**

ఆపదలో ఉన్నవారికి "నేనున్నానంటూ" అండగా నిలిచే దాతృత్వ హృదయుడు గుండ్రెడ్డి శివ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఇటీవల చెరువు ఉప్పరపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళ మరియు ఆమె కుమారుడు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురై అక్కడికక్కడే మృతి చెందిన సంగతి విదితమే. ఈ దారుణ ఘటన గురించి తన అనుచరుల ద్వారా తెలుసుకున్న శివ తీవ్రంగా చలించిపోయారు. సమాచారం అందుకున్న మరుక్షణమే బాధిత కుటుంబం వద్దకు చేరుకుని వారిని పరామర్శించి, ఓదార్చారు. ఈ కష్ట సమయంలో వారికి తన వంతు బాధ్యతగా ?50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చింతా కిషోర్ కుమార్, వుసా రాంబాబు, అలాగే బాపట్ల బ్రదర్స్ తరఫున భాస్కర రాజు, జీణ ప్రసాద్, రాధాకృష్ణ, రమేష్, చాన్ రెడ్డి, దీపక్, నవీన్ మరియు పలువురు ముఖ్య నాయకులు, అనుచరులు పాల్గొన్నారు. గుండ్రెడ్డి శివ చేసిన ఈ తక్షణ సాయం పట్ల స్థానిక ప్రజలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సర్ పేదలు ఇబ్బందులు పడుతున్నారు
## హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

**హైదరాబాద్,పెన్ పవర్, సెప్టెంబర్ 27**

సర్ ప్రక్రియపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల దేశంలోని పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డాక్యుమెంట్ల కోసం తిరుగుతూ వారి ఆత్మగౌరవం మంటగలుస్తోందని ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను మొదటి నుంచీ సర్ ను వ్యతిరేకిస్తూనే ఉన్నానని ఒవైసీ స్పష్టం చేశారు. సర్ విషయంలో తీసుకున్న నిర్ణయం సరైనది కాదని తాము భావించినప్పటికీ, సుప్రీంకోర్టు దాన్ని సమర్థించిందని గుర్తుచేశారు. అయితే, ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలు మెజారిటీ ఓటింగ్ ఆధారంగా జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాలు ఏ రకమైన మెజారిటీతో తీసుకున్నారో దేశానికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు భిన్నాభిప్రాయాలు సమర్పించారని, మెజారిటీతో నిర్ణయాలు తీసుకోకపోతే వాటి చట్టబద్ధత ఏమవుతుందని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. సర్ కారణంగా దేశంలోని నిరుపేదలు బయటకు చెప్పుకోలేని ఇక్కట్లు పడుతున్నారని అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ ధృవీకరణ పత్రాలు, డాకుమెంట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్రమైన వ్యయప్రయాసలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ భారాన్ని




పేదలు ఎలా మోయగలరని, సర్ ను ఎలా ఎదుర్కొంటారో అర్థం కావడం లేదని అన్నారు. తుది సర్ జాబితాలో పేర్లు రాని వారి పరిస్థితి ఏమిటో బీజేపీ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. జాబితాలో పేర్లు గల్లంతైన వారి పిల్లలు, కుమారులు, కుమార్తెలు, మనుమలు తమ పేర్లను ఎలా నమోదు చేసుకోవాలో వివరించాలన్నారు. ఒకవేళ తల్లిదండ్రులు, తాతామామల పేర్లు జాబితాలో లేకపోతే, వారు ఎవరితో తమ వంశపారంపర్య సంబంధాన్ని సరిపోల్చుకోవాలని కేంద్రాన్ని ఒవైసీ నిలదీశారు.

## మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా గాజుల అనిల్ నియామకంపై చిలకలూరిపేట మెగా అభిమానుల్లో హర్షం

**పల్నాడు జిల్లా చిలకలూరిపేట పెన్ పవర్, సెప్టెంబర్ 27**

చిలకలూరిపేటకు చెందిన మెగా అభిమాని గాజుల అనిల్ మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా పలువురు మెగా అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

చిలకలూరిపేటలో గత కొన్ని సంవత్సరాలుగా మెగా కుటుంబానికి చెందిన హీరోల సినిమాలు విడుదలైన ప్రతి సారి తనదైన శైలిలో మెగా అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపడంలో గాజుల అనిల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మెగా హీరోల పట్ల తన అభిమానాన్ని కార్యక్రమాల రూపంలో చాటుకుంటూ అభిమానులను ఏకం చేయడంలోనూ ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా గాజుల అనిల్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల చిలకలూరిపేట మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పదవితో మెగా అభిమానుల కోసం మరింత ఉత్సాహంగా పనిచేయాలని



ఆకాంక్షిస్తూ పలువురు అభిమానులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## చిలకలూరిపేటలో అత్యాధునిక 'ప్రైమ్ సీటీ సెంటర్' ప్రారంభం
## జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



**పల్నాడు జిల్లా చిలకలూరిపేటపెన్ పవర్, సెప్టెంబర్ 27**

చిలకలూరిపేట:పట్టణంలోని మారేళ్ళవారి వీధిలో డాక్టర్ జి. జ్యోతి రాజ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ప్రైమ్ సీటీ సెంటర్'ను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి సిటీ స్కాన్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. 'ఖచ్చితమైన ఇమేజింగ్ -- మెరుగైన సంరక్షణ' (ాతీవఎఙలంవ Imaging, Better Care) అనే నినాదంతో చిలకలూరిపేటతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన వైద్య నిర్ధారణ సేవలను అందుబాటులోకి తేవడం అభినంద నీయమన్నారు. ఆధునిక సీటీ స్కాన్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల స్థానికులకు అత్యవసర సమయాల్లో ఇతర నగరాలకు వెళ్లే శ్రమ తప్పుతుందని పేర్కొన్నారు.

సెంటర్ యాజమాన్యం మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు అత్యంత నాణ్యమైన, నమ్మదగిన మరియు వేగవంతమైన వైద్య నిర్ధారణ సేవలను అందించడమే తమ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జి. జ్యోతి రాజ్, డాక్టర్ విజయ్ కృష్ణ, డాక్టర్ రాజా రమేష్, డాక్టర్ జి. సమర్థ, డాక్టర్ అమర్, డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు, డాక్టర్ బల రామకృష్ణ తేజస్విలతో పాటు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రఫాని, నాయకులు అజారుద్దీన్, కందుల రమణ, పిల్లి కోటి, మణికుమార్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో చోరీ కేసుల ఛేదింపు

**చిలకలూరిపేట పెన్ పవర్, సెప్టెంబర్ 27**

పల్నాడు జిల్లాలో చోరీ కేసులను పోలీసులు ఛేదించారు.

చోరీ కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు.

ఎడ్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఎడ్లపాడు, నాదెండ్ల, చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన మొత్తం నాలుగు చోరీ కేసులను పోలీసులు ఛేదించారు.

నిందితుల నుంచి 362 గ్రాముల బంగారు ఆభరణాలు, 5.9 కిలోల వెండి ఆభరణాలు, రూ.1.02 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సీసీటీవీ ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తూ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు.

నిందితులను విచారించగా మరికొన్ని చోరీ కేసులకు సంబంధించిన వివరాలు కూడా వెలుగులోకి వచ్చినట్లు ఎస్పీ జగదీష్ తెలిపారు.

చోరీ చేసిన సొత్తును విక్రయించేందుకు నిందితులు



ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

ఇప్పటికే కొంత చోరీ సొత్తును రికవరీ చేసినప్పటికీ, మరికొంత బంగారం రికవరీ కావాల్సి ఉందని ఎస్పీ తెలిపారు.

చోరీ కేసులను సాంకేతిక ఆధారాలతో వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ జగదీష్ అభినందించారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల చలో విజయవాడలో అరెస్టుల పర్వం..!

**పల్నాడు జిల్లా చిలకలూరిపేట పెన్ పవర్, సెప్టెంబర్ 27**

ఇప్పటికే వందమంది అరెస్ట్.. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇద్దరు యూనియన్ నేతలపై ప్రభుత్వం వేటు. విజయవాడ దర్నా చౌక్ భారీ పోలీసు బందోబస్తు, ఆందోళనకు పోలీసులు అనుమతి నిరాకరణ ధర్నా చౌక్ కు వచ్చిన ఉద్యోగులను అరెస్టు చేస్తున్న పోలీసులు. విజయవాడ వెళ్లేందుకు అనుమతి లేదని ఇప్పటికే స్పష్టం చేసిన అధికారులు. విజయవాడ వెళ్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఉద్యోగుల గ్రూపులో అధికారులు హెచ్చరిక.



## వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...



**కృష్ణా జిల్లా పెన్ పవర్, సెప్టెంబర్ 27**

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు



పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

## గుడివాడభీమేశ్వరస్వామిఆలయంలోశరన్నవరాత్రుమహోత్సవాలు....ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**పెన్ పవర్, సెప్టెంబర్ 27 కృష్ణాజిల్లా ప్రతినిధిసుబ్రహ్మణ్యం.**

అక్టోబర్ 11 నుండి 21 వరకు 11 రోజుల పాటు శరన్నవరాత్రిమహోత్సవాలు...గుడివాడ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిర్వహించాలి:ఎమ్మెల్యే రాము

వేడుకల్లో పాల్గొని భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి....అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలంతాసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి...అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడాది శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరగాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.

గుడివాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం ఆవిష్కరించారు.

గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ఆలయ ఈవో కందుల గోపాలరావు, అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కూటమి నాయకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

కార్యక్రమం ప్రారంభంలో వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి శేష వస్త్రంతో ఎమ్మెల్యే రామును సత్కరించారు.



ఈ సందర్భంగా అక్టోబర్ 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శరన్నవరాత్రి మహోత్సవాల కార్యక్రమాలను ఈవో కందుల గోపాలరావు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లపై చర్చించారు.

అనంతరం ఎమ్మెల్యే రామ మాట్లాడుతూ...

శరన్నవరాత్రి మహోత్సవాలు కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, గుడివాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఉత్సవాలను నిర్వహించాలన్నారు.

అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇస్తూనే అందరికీ సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

అమ్మవారి ఆశీస్సులతో గుడివాడలో శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. అమ్మవారి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల గోపాలరావు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, విశ్వనాథ్, సునీత,అభివృద్ధి కమిటీ సభ్యులు, వేద పండితులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా గణేష్ నగర్ లో మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

**భైంసా, పెన్ పవర్, సెప్టెంబర్ 27**

భైంసా పట్టణంలోని గణేష్ నగర్ లో కొలువుదీరిన మున్నూరుకాపు సంఘం గణేష్ మండపం వద్ద మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తులకు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అన్నదానం మహాదానం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. భక్తులకు సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదాన్ని









స్వీకరించారు. గణేష్ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో కూడిన వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు తోట రాము, మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు, గణేష్ మండలి సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శం.. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

**జగిత్యాల జిల్లా పెన్ పవర్, సెప్టెంబర్ 27**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా జగిత్యాల చింతకుంట వద్ద జగిత్యాల పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ

చాకలి ఐలమ్మ మహిళలలో నింపిన స్ఫూర్తి చాలా గొప్పది.

తెలంగాణ మహిళ విశ్వ విద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది.

అణగారిన వర్గాలకు విద్య తోనే సమాజం లో గుర్తింపుసాధ్యంఅని,మహిళా విశ్వ విద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం జరిగింది అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం. 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని అన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తా అని,ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్



సమిండ్ల వాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య,కమిషనర్ సత్య ప్రణవ్,ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి,దామోదర్ రావు,

కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము, బొల్లరపు స్వప్న గిరీదర్ ,ఐదుగు పద్మ రాజేందర్, జ్ఞానేశ్వర్,

దుమాల రాజ్ కుమార్ ,పిట్ట ధర్మరాజు,చీటి లక్ష్మీ నారాయణ ,శ్రీనివాస్,

ఆయుబ్ ఖాన్, అఫ్రోజ్,కూతురు శేఖర్,రజక సంఘం అధ్యక్షులు పోషాలు ,కార్యదర్శి లక్ష్మీ నారాయణ ఉప అధ్యక్షులు పెద్దింటి లక్ష్మణ్ కోశాధికారి లక్ష్మీ నారాయణ



నాయకులు పెద్దింటి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఘన నివాళులు






**జగిత్యాల జిల్లా పెన్ పవర్, సెప్టెంబర్ 27**

తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదని, అణచివేతపై పెల్లుబికిన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తన హక్కుల కోసం ధైర్యంగా తిరగబడి, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడి, రైతులు, పేదలు, మహిళల హక్కుల కోసం నిలిచిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు.

రైతులు, పేదలు, మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్థానంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.

ఐలమ్మ గారి త్యాగాలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని జ్యోతి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మకు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

# అమరావతి మీద ధర్మాన సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అమరావతి రాజధాని విషయంలో వైసీపీలో ఇప్పటికీ అదే గందరగోళం చెలరేగుతోందా అన్న చర్చ నడుతోంది. ఇప్పటికి అయిదు నెలల క్రితం భారత పార్లమెంట్ లో అమరావతి రాజధానికి సంబంధించిన బిల్లుని ప్రవేశపెట్టారు. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి మాత్రమే అని అక్కడ ఆమోదించి చట్టబద్ధత కల్పించారు. అయితే వైసీపీ మాత్రం అమరావతి విషయంలో ఇంకా తన ఆలోచనలు వేరే విధంగా ఉన్నాయని చెబుతోంది. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు ధర్మాన ప్రసాదరావు ఒక టీవీ డిబేట్ లో అమరావతి మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము అమరావతిని వ్యతిరేకించడం లేదు అంటూనే ఆయన కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.

**కేంద్రీకృత విధానాలు :**

అమరావతి రాజధాని పేరుతో కేంద్రీకృత విధానాలకు మాత్రమే తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ధర్మాన స్పష్టం చేశారు. ఒక పౌరుడిగా వైసీపీ నాయకుడిగా తాను ఎప్పటికీ ఇదే మాటకు కట్టుబడి ఉంటాను అని ఆయన పేర్కొన్నారు. మొత్తం మూడు బడ్జెట్ లను ఇప్పటికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెడితే ఆ సొమ్ము అంతా అమరావతికే పెట్టారని ఆయన ఆక్షేపించారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పూచీ కత్తుతో యాభై వేల కోట్ల రూపాయలను తెచ్చి ఖర్చు చేస్తున్నారు అని అన్నారు. ఇవన్నీ ప్రజలు తీర్చాల్సినవే అని ఆయన చెప్పారు. ప్రజలు కట్టే పన్నులతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా సంపద పంచాల్సిన అవసరం ఉందని ధర్మాన అన్నారు. రాజ్యాంగం ఇదే చెబుతోంది అని అన్నారు. అందుకే తమ పార్టీ ఈ కేంద్రీకృత విధానాలను పూర్తిగా వ్యతిరేకిస్తోంది అని ఆయన చెప్పారు.

**గొంతు కోస్తున్నారు :**

ఉత్తరాంధ్రాతో పాటు రాయలసీమ ప్రజల గొంతు కోస్తున్నారు అని ధర్మాన మండిపడ్డారు. ఎనభై ఏళ్లు గడచినా అనేక ఉత్తరాంధ్రా జిల్లాల నీటి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విభజన ఏపీకి 23 కేంద్ర సంస్థలను ఇస్తే అందులో ఒక్కటి కూడా శ్రీకాకుళానికి ఎందుకు పెట్టలేదని ఆయన నిలదీశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో అయిదేళ్ల పాలనలో తాము చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మూలపేటలో నాలుగు వేల కోట్లతో పోర్టుల నిర్మాణం అన్నది వైసీపీ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. ఉద్దానంలో ప్రజలకు వేయి కోట్లు పెట్టి రక్షిత మంచి నీరు పథకం ద్వారా అందించామని చెప్పారు. అలాగే పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తో పాటు గిరిజన ప్రాంతాలలో వర్శిటీతో పాటు ప్రతీ జిల్లాకు మెడికల్ కాలేజిని తీసుకుని వచ్చామని ధర్మాన వెల్లడించారు. భోగాపురం ఎయిర్ పోర్టు కూడా వైసీపీ హయాంలోనే జరిగింది అని ధర్మాన చెప్పారు. చంద్రబాబు గత రెండు దశాబ్దాలుగా ముఖ్యమంత్రిగా ఉన్నా ఉత్తరాంధ్రాకు ఏమి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**మావిగన్ మీద :**

ఇక మావిగన్ విషయంలో కూడా వైసీపీ అధినేత అన్నది వేరు అని ధర్మాన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మొత్తం సంపదను కేవలం కొందరికే పెట్టకుండా మరిన్ని జిల్లాలకు విస్తరించాలని జగన్ ప్రభుత్వానికి సూచించారు అని ఆయన అన్నారు. అంతే తప్ప వైసీపీ కేంద్రీకృత విధానాలకు కట్టుబడి ఉన్నట్లు కానే కాదని ఆయన అన్నారు. ఈ విషయంలో తమ పార్టీ పూర్తిగా అవగాహనతోనే ఉందని ధర్మాన చెప్పడం విశేషం.

**తెలంగాణా ఉద్యమం :**

సంపద అంతా ఒకే చోట పోగేయడం వల్లనే తెలంగాణా ఉద్యమం వచ్చింది అని ధర్మాన వివరించారు. ఈ ఉద్యమం 1969లో తొలిసారి వచ్చినా సక్సెస్ కాలేదని 2000 సంవత్సరంలో మాత్రం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా మొత్తం ప్రజలు పాల్గొనడం వల్లనే విజయవంతం అయింది అన్నారు. తమ ప్రాంతానికే సంపద అంతా ఉండాలన్న మానవ సహజమైన స్వార్ధం కూడా ఉద్యమానికి కారణం అన్నారు. రేపటి రోజున ఇదే తీరున అమరావతిలో కూడా ఉద్యమం రాదని గ్యారంటీ ఏముందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు గత అనుభవాలను పక్కన పెట్టి మరీ అమరావతి పేరుతో కేంద్రృఈకృత విధానాలను అమలు చేస్తున్నారు అని అన్నారు. రాజధానికి మౌలిక సదుపాయాలు ఉండాలి అని అదే సమయంలో అన్ని ప్రాంతాలకు న్యాయం జరగాలని ఆయన అన్నారు. తాను వేర్పాటు వాద వ్యాఖ్యలు చేయడం లేదని ఆయన సమర్ధించుకుంటూనే చంద్రబాబు చర్యల వల్లనే రేపటి రోజున ఆ పరిస్థితి వస్తుందేమో అన్నదే ఆందోళన అని చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ వైసీపీ.. గట్టిగా కెలకుతున్న చిన్నశ్రీను

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నుంచి టీడీపీలో చేరిన విజయనగరం జడ్పీ మాజీ చైర్మన్ చిన్న శ్రీను ఆపరేషన్ వైసీపీ స్టార్ట్ చేశారు. రెండు వారాల కిందట టీడీపీ తీర్థం పుచ్చుకున్న చిన్న శ్రీను ఇప్పుడు వైసీపీలో ఉన్న తన అనుచరులను టీడీపీలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు వేగవంతం చేశారని చెబుతున్నారు. ఆదివారం మాజీ మంత్రి, తన మేనమామ బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో భారీ చేరికల కార్యక్రమం చేపట్టిన చిన్నశ్రీను గట్టి సవాల్ విసిరారని అంటున్నారు. పార్టీలో చేరిన కొత్తలో వైసీపీ నేతలు ఎవరితోనూ మాట్లాడని చిన్నశ్రీను అంతరంగం ఎవరికీ అర్థం కాలేదని, కానీ ఇప్పుడు వరుసగా చేరికలను ప్రోత్సహించేలా ఆయన కదలికలు ఉన్నాయని చెబుతున్నారు.తెలుగుదేశం పార్టీలో సొంత బలం పెంచుకోవడంతోపాటు వచ్చే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా పార్టీకి ఉపయోగపడాలని జడ్పీ మాజీ చైర్మన్ చిన్న శ్రీను అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా తొలి విడతలో తన అనుచరులైన ఆరుగురు జడ్పీటీసీ సభ్యులను టీడీపీలోకి తెచ్చేందుకు చిన్నశ్రీను ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. ఈ ఆరుగురు ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేశారని, త్వరలో మరికొంత మంది కూడా రాజీనామాలు చేయడం ద్వారా భారీ ఎత్తున ఒకేసారి చేరికల సభ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. జిల్లాలో మండలాల వారిగా సంప్రదింపులు జరుపుతున్నారని, అంతా ఒక కొలిక్కి వచ్చిన తర్వాత జిల్లాస్థాయిలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని భావిస్తున్నారని అంటున్నారు.



**సీఎంను రప్పిస్తారా?**

ఇక జిల్లాలో పెద్ద ఎత్తున చేరికల సభ నిర్వహించాలని భావిస్తున్న చిన్న శ్రీను ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించాలని అనుకుంటున్నారని సమాచారం. అయితే సీఎం చంద్రబాబు వరుస కార్యక్రమాలు ఉండటంతో ఆయన వచ్చే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు. దీంతో యువనేత లోకేశ్ ఆధ్వర్యంలో చేరికల సభ నిర్వహించాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 20 మండలాల నుంచి నాయకులు ఒకేసారి పసుపు కండువాలు కప్పుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారని అంటున్నారు. దీనివల్ల తనను పార్టీలో చేర్చుకోవడం వల్ల కలిగే లాభమేంటి అన్నది టీడీపీ పెద్దలకు తెలియాలనేది చిన్నశ్రీను ప్లాన్ గా ఉందని చెబుతున్నారు.

**వైసీపీకి గట్టి దెబ్బ తప్పదా?**

ఇక చిన్నశ్రీను కదలికలు వైసీపీలో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి, తన మేనమామ బొత్స ఇలాకాను పునాదులతో సహ కదిలించేలా చిన్నశ్రీను ప్లాన్ చేస్తున్నారని జరుగుతున్న ప్రచారం ఉత్కంఠ రేపుతోంది. ప్రస్తుతం మెరకముడిదాం మండలంలో దాదాపు అన్ని పంచాయతీల నుంచి వైసీపీ నేతలను టీడీపీలోకి తీసుకురావాలని చిన్నశ్రీను వ్యూహరచన చేసినట్లు చెబుతున్నారు. బొత్సకు ఈ మండలంలో గట్టి పట్టు ఉండగా, చిన్నశ్రీను అక్కడే తన దృష్టి కేంద్రీకరించడంపై ఆసక్తి రేగుతోంది.గతంలో మెరకముడిదాం మండలం నుంచి జడ్పీటీసీగా చిన్న శ్రీను ఏకగ్రీవంగా ఎన్నిక అవడం కూడా ఆయనకు లాభిస్తోందని చెబుతున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని మరో మూడు మండలాల్లో కూడా గుర్తింపు ఉన్న స్థానిక నేతలు చిన్నశ్రీనుతో టచ్ లో ఉన్నట్లు చెబుతున్నారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు నాయకులు చిన్నశ్రీను వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నట్లు జరుగుతున్న ప్రచారం వైసీపీలో అంతర్గతంగా వాడివేడి చర్చకు దారితీస్తోంది. చిన్న శ్రీను పార్టీ మారిన కొత్తలో కేడర్ ఆయనతో వెళ్లకుండా వరుసగా సమావేశాలు నిర్వహించిన వైసీపీ నేతలు ఆ తర్వాత పట్టు విడిచినట్లు కనిపిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో చిన్న శ్రీను వ్యూహాలకు పదును పెడుతున్నారని అంటున్నారు. మొత్తానికి వైసీపీని ఖాళీ చేయించాలనే లక్ష్యంతో చిన్న శ్రీను వేస్తున్న రాజకీయ ఎత్తుగడ జిల్లా రాజకీయాలను ఆసక్తికరంగా మార్చేసిందని అంటున్నారు.

# సన్ ఆఫ్ బొత్స...సొంత ఇలాకాలో మెరిసేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర నేతగా ఎదిగిన క్రమంలో ఆయన తరఫున జిల్లా రాజకీయాలను మొత్తం చూసి నమ్మిన బంటుగా ఉన్న వారు చిన్న శ్రీను. దగ్గర బంధుత్వం ఉన్నా కూడా దానికి మించి గురు శిష్య బంధమే ఈ ఇద్దరినీ నడిపించింది అని చెబుతారు. బొత్స వ్యూహాలు ఆయన చాతుర్యం, పట్టూ అన్నీ కూడా అచ్చంగా అభ్యసించి అందుకున్న వారుగా చిన్న శ్రీనుని చెబుతారు. బొత్స ఆలోచనలను అమలులో నూరు శాతం పక్కాగా నెరవేర్చిన క్రెడిట్ కూడా ఆయనదే అని అంటారు. అలాంటి చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలోకి చేరడం బొత్సకు నిజంగా భారీ షాక్ అని చెప్పాలి. చిన్న శ్రీను ఉన్నారన్న నిబ్బరంతో ఆయన అంతే స్థాయి నేతను మరొకరిని తయారు చేసుకోలేకపోయారు. దాంతో ఇపుడు ఆయన రాజకీయానికి అదే పెద్ద లోటుగా మారుతోంది అంటున్నారు.

**చీపురుపల్లిలోనూ :**

బొత్స కుటుంబానికి సొంత ఇలాకా చీపురుపల్లి నియోజకవర్గం. ఇక్కడ ఆయన అయిదు సార్లు పోటీ చేస్తే మూడు సార్లు గెలిచారు. గెలిచిన ప్రతీ సారీ మంత్రిగా ఉన్నారు. ఆయనకు అంతగా ఆదరించిన ఈ నియోజకవర్గం అంతటా బొత్స బంధువులు, సన్నిహితులు అతి పెద్ద అనుచరణ గణం కనిపిస్తారు. విభజన తరువాత బొత్స 2014లో

కాంగ్రెస్ తరపున పోటీ చేసి కూడా 40 వేల పై చిలుకు ఓట్లు సాధించారు అంటే అది ఆయన వ్యక్తిగత బలం అని కూడా చెబుతారు. అయితే ఇదే నియోజకవర్గం మొత్తం మీద పట్టు చిన్న శ్రీనుకు ఉంది. ఆయన బొత్స పరోక్షంలో పూర్తిగా చక్రం తిప్పేవారు. అలా బొత్స కంటే కూడా అందరితో సాన్నిహిత్యం ఆయనకే సొంతం. ఇపుడు ఆ గొలుసు బంధం తెగిపోయింది. గ్యాప్ అయితే పెరిగిపోయింది. అదే బొత్స వర్గీయులలో చింతగా మారింది.

**బొత్స తరపున ఆయన :**

ఈ నేపధ్యంలో బొత్స తరపున ఆయన కుమారుడు డాక్టర్ సందీప్ చీపురుపల్లిలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. ఒక విధంగా ఆయనకు అనధికారికంగా ఈ నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు. నిజానికి 2029 ఎన్నికల్లో సందీప్ పోటీ చేస్తారు అన్నది చాలా కాలంగా ఉన్న ప్రచారం. ఎపుడైతే చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలో చేరారో బొత్స కూడా తన వ్యూహం మార్చారు. కుమారుడికి బదులుగా తానే బరిలోకి దిగుతాను అని స్పష్టం చేశారు. తాను ఉంటే కనుక రేపటి రోజున చిన్న శ్రీను పోటీ చేసినా తన వైపే మొత్తం అనుచరులు బంధు గణం నిలుస్తారు అన్నది కూడా ఆయన వ్యూహంగా ఉంది అని అంటున్నారు. ఇక బొత్స మరో మాట చెప్పారు, తాను ప్రజలతో పార్టీ జనాలతో మరింతగా సాన్నిహిత్యం నెరుపుతాను అని. అందుకే ఆయన తన కుమారుడు సందీప్ కే బాధ్యతలు అప్పగించారని అంటున్నారు.

**రాణించగలరా :**

ఇప్పటిదాకా ఈ బాధ్యతలను చిన్న శ్రీను చూశారు. ఇటీవలనే బొత్స కుమార్తె అనూష కూడా చీపురుపల్లి నియోజకవర్గంలో పట్టు సాధించే ప్రయత్నం చేస్తూండగానే ఆమెని భీమిలీ వైసీపీ ఇంచార్జిగా చేశారు. దాంతో ఇపుడు డాక్టర్ సందీప్ మొత్తం పార్టీ కార్యక్రమాలను చూడాల్సి ఉంటుందని అంటున్నారు. ఒక వైపు తండ్రి అండ ఉన్నా సలహా సూచనలు ఆయనవి అయినా కూడా రాజకీయాలు చేయడం

అంత ఆషామాషీ వ్యవహారం కాదని అంటున్నారు. పైగా అవతల వైపు చిన్న శ్రీను వ్యూహాలు ఎటూ పదును తేరి ఉంటాయని అంటున్నారు. ఏది ఏమైనా ఈ యువ నేతకు మొదట్లోనే కఠిన పరీక్ష సొంత ఇలాకాలోనే ఎదురవుతోంది అని అంటున్నారు. 2029 లో బొత్స పోటీకి తగిన సంపూర్ణమైన సానుకూల వాతావరణం ఉండేలా చూడాల్సిన బృహత్తర బాధ్యత అయితే సందీప్ మీద ఉందని అంటున్నారు.

# తొలి అడుగులోనే అగ్నిపరీక్ష.. బొత్స కూతురు పాస్ అవుతారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయ వారసుల ఎంట్రీ ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. అందునా ఉద్దండ నేతల ఇళ్ల నుంచి వచ్చే కొత్త గళాలపై అందరి ఫోకస్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ సరిగ్గా అలాంటి ఆసక్తే నెలకొంది. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం ఉన్న బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన వేళ.. ఆమెకు తొలి అడుగులోనే భారీ అగ్నిపరీక్ష ఎదురుకాబోతోంది.ఇటీవల జరిగిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, మండలాల మార్పుల నేపథ్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ స్వరూపం పూర్తిగా మారిపోయింది. కొత్తగా ఏర్పాటైన పరిమిత మండలాల జెడ్పీలో ఎక్కువ భాగం భీమిలి నియోజకవర్గం పరిధిలోనే ఉండటం గమనార్హం. భీమిలి, ఆనందపురం, పద్మనాభం వంటి కీలక మండలాలతో పాటు పెందుర్తి పరిధి కూడా జెడ్పీ పరిధిలోకి రావడంతో.. ఇక్కడ రాజకీయ వ్యూహాలు తలకిందులవుతున్నాయి. బలం ఎక్కడుందో అక్కడే రాజకీయం నడవాల్సి ఉండటంతో, ప్రత్యక్ష యుద్ధానికి అధికార, విపక్షాలు రెడీ అవుతున్నాయి.

**కూటమి వ్యూహాలను ఎదుర్కోవడం సులువేనా?**

భీమిలి ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ కూటమికి క్షేత్రస్థాయిలో గట్టి పట్టుంది. ఈ నేపథ్యంలో కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను మాత్రమే కాకుండా, మూడు జెడ్పీటీసీ స్థానాలు, సుమారు యాభైకి పైగా ఎంపీటీసీ స్థానాలను గెలుచుకోవాల్సిన బాధ్యత అనూషపై ఉంది. జీవీఎంసీలో విలీనం కాగా మిగిలిన ఐదు డివిజన్లలోనూ సత్తా చాటాల్సిన పరిస్థితి. విశాఖ మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి భీమిలి నుంచే బలమైన రాజకీయ పునాది అవసరం. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అంత సులువుగా లేవని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఇక్కడ అనుభవం ఉన్న సీనియర్ నేతలే కూటమి ఉధృతిని తట్టుకోలేక వెనకడుగు వేసిన దాఖలాలున్నాయి.అయితే రాజకీయాల్లో చాణక్యుడిగా పేరున్న బొత్స సత్యనారాయణ తన అనుభవంతో కూతురికి దిశానిర్దేశం చేయగలరు. కానీ ఆయన ఏకకాలంలో తన సొంత ప్రాంతమైన విజయనగరం జిల్లా రాజకీయాలను కూడా బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. ఎటుచూసినా సవాళ్లతో కూడుకున్న ఈ రాజకీయ రణరంగంలో బొత్స అనూష తన తొలి ప్రయత్నంలోనే ఏ మేర రాణిస్తారు? అనుభవజ్ఞులైన ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొని పార్టీకి విజయాన్ని అందిస్తారా? లేదా? అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# బీజేపీ టికెట్‌తో పోటీ చేయి.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మరో సంచలన ఆరోపణ..



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై.. ముఖ్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియతో పాటు ఎన్నికల నిర్వహణపై ప్రతిపక్షాల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్న తరుణంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ చుట్టూ తీవ్ర వివాదం ముసురుకుంది. ఆయన సివిల్ సర్వీస్‌లో ఉన్న సమయంలోనే ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని.. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయాల్సిందిగా తనను కోరారని కేరళ మాజీ చీఫ్ సెక్రటరీ జిజి థామ్సన్ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతున్నాయి.జిజి థామ్సన్ వెల్లడించిన కథనం ప్రకారం.. ఈ కీలక సంభాషణ 2016లో ఢిల్లీకి ప్రయాణిస్తున్న ఒక విమానంలో జరిగింది. అప్పట్లో జ్ఞానేశ్ కుమార్ తో పాటు తాను కూడా ప్రభుత్వ సర్వీసులోనే ఉన్నామని ఆయన తెలిపారు. సంభాషణ సందర్భంగా పదవీ విరమణ తర్వాత తన భవిష్యత్ ప్రణాళికల గురించి జ్ఞానేశ్ కుమార్ అడిగి తెలుసుకున్నారని.. రాజకీయాల్లోకి రావడం మంచిదని సూచించారని చెప్పారు. ముఖ్యంగా 2019 లోక్‌సభ ఎన్నికల్లో కేరళలోని పథనంతిట్ట నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున బరిలోకి దిగాలని ప్రతిపాదించారని థామ్సన్ ఆరోపించారు. అక్కడ పోటీ చేసి గెలిస్తే ఎంపీగా మాత్రమే కాకుండా.. కేంద్ర మంత్రిగా కూడా ఎదిగే అవకాశాలు ఉంటాయని తనకు ఆశ చూపినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే తనకు రాజకీయాల్లోకి రావడానికి ఎలాంటి ఆసక్తి లేకపోవడంతో ఆ ప్రతిపాదనను అక్కడికక్కడే తిరస్కరించినట్లు తెలిపారు.

ఈ ఆరోపణలు వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ అగ్రనేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక సివిల్ సర్వెంట్‌గా ఉంటూ అధికార పార్టీకి రాజకీయం చేసిన వ్యక్తిని ఇప్పుడు ఎన్నికల నిష్పక్షపాత 'అంపైర్'గా కూర్చోబెట్టారని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఇది దేశంలో ప్రజాస్వామ్యాన్ని.. ఎన్నికల ప్రక్రియను భ్రష్టు పట్టించే ప్రత్యక్ష 'మ్యాచ్ ఫిక్సింగ్' అని ఆయన విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా స్పందిస్తూ ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే అనుమానాలు బలపడుతున్నాయని.. ప్రజల అభిప్రాయానికి, వెలువడుతున్న ఫలితాలకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోందని ఆరోపించారు.

ఇప్పటికే ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలు, నిర్ణయాలపై ఇతర కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన కథనాలు విపక్షాలకు ఆయుధంగా మారాయి. గతంలోనే 73 మంది రాజ్యసభ సభ్యులు ఆయనపై 'సాక్ష్యాధారాలతో కూడిన దుష్ప్రవర్తన' కింద తొలగింపు నోటీసు ఇవ్వగా.. ఇప్పుడు ఈ తాజా పరిణామాల నేపథ్యంలో ఆయనను పదవి నుంచి తొలగించేందుకు వీలుగా పార్లమెంటులో ఉమ్మడి ప్రతిపక్షాల తరఫున ఇంపీచ్‌మెంట్ నోటీసును సిద్ధం చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలుపుతున్నాయి.

మరోవైపు అంతర్గత చర్చల్లో అభిప్రాయ భేదాలు నమోదు కావడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని ఎన్నికల సంఘం స్పష్టం చేస్తోంది. థామ్సన్ చేసిన ఆరోపణలు ఇప్పటివరకు కేవలం వ్యక్తిగత వాదనలుగానే ఉన్నాయని.. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక లేదా స్వతంత్ర ఆధారాలు బయటకు రాలేదని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. ఒక రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపై సివిల్ సర్వీస్ కాలం నాటి రాజకీయ బంధాల ఆరోపణలు రావడం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది.

# విరాట్, గిల్ సెంచరీలు.. విండీస్‌పై భారత్ ఘన విజయం



వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా అదరగొట్టింది. తిరువనంతపురం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. ఓపెనర్ జస్టిన్ గ్రీవ్స్ 101 పరుగులతో సెంచరీ సాధించగా.. జాన్ కాంప్‌బెల్ 62, అమిర్ జంగో 58 పరుగులతో రాణించారు. భారత్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. 296 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ మంచి ఆరంభం అందించారు. రోహిత్ 32 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ.. గిల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. గిల్, విరాట్ కలిసి విండీస్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. గిల్ 108 బంతుల్లో 110 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ మరింత దూకుడుగా ఆడి 88 బంతుల్లో 139 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో మరో అరుదైన ఘనతను కూడా సాధించాడు. వన్డేల్లో 15 వేల పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ మైలురాయిని అందుకున్న ఆటగాడిగా రికార్డులోకి ఎక్కాడు. భారత్ కేవలం 41.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 300 పరుగులు సాధించింది. విరాట్‌తో పాటు రుతురాజ్ గైక్వాడ్ 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. గిల్, విరాట్ సెంచరీలతో భారత్ అలవోకగా విజయాన్ని అందుకుంది.

# నేడు ఆఫ్ఘనిస్తాన్‌తో క్వార్టర్ ఫైనల్.. భారత్ మ్యాచ్‌కు భారీ వర్షం ముప్పు!



**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ లోని నిస్సిన్ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడలు 2026 2026)లో గోల్డ్ మెడల్ ను నిలబెట్టుకోవడానికి బరిలోకి దిగుతున్న భారత క్రికెట్ జట్టు కు తొలి మ్యాచ్ కి ముందే వర్షం రూపంలో పెద్ద గండం ఎదురైంది. సోమవారం (సోమవారం, సెప్టెంబర్ 28) కొరోగి స్పోర్ట్స్ పార్క్ లో ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న కీలకమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌పై వర్షం ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.

**మ్యాచ్ కి వర్షం అడ్డంకి:**

ఉదయం 10 గంటలకి (జపాన్ లోకల్ సమయం, మధ్యాహ్నం 14:00 గంటలకు) ప్రారంభం కావాల్సిన ఈ మ్యాచ్‌కు వాతావరణం సహకరించేలా కనిపించడం లేదు. ప్రముఖ వాతావరణ సంస్థ ఆక్యూవెదర్ నివేదిక ప్రకారం, మ్యాచ్ ప్రారంభ సమయంలో వర్షం కురిసే అవకాశం ఏకంగా 70 శాతంగా ఉంది. అంతేకాకుండా మేఘావృతం 97 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇక సాయంత్రం సమయంలో పరిస్థితి మరింత దిగజారి, వర్షపాతం 100 శాతానికి, మేఘావృతం 99 శాతానికి చేరుకునే ప్రమాదం ఉంది.

**మ్యాచ్ రద్దయితే ఏంటి పరిస్థితి:**

ఒకవేళ వరుణుడి ప్రభావంతో మ్యాచ్ పూర్తిగా రద్దయితే, టోర్నమెంట్ నిబంధనల ప్రకారం మెన్ ఇన్ బ్లూ జట్టుకే పూర్తి లాభం చేకూరనుంది. హయ్యర్ సీడింగ్ కారణంగా భారత జట్టు నేరుగా సెమీఫైనల్స్ లోకి దూసుకెళ్తుంది. ఇరు జట్ల మధ్య ఇప్పటివరకు జరిగిన 13 టీ20 మ్యాచ్‌లలో భారత్ 12 సార్లు విజయం సాధించగా, ఒకటి రద్దయింది. ఇటీవల జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కూడా భారత్ 3--0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.

**పరిస్థితులు ఏవైనా సరే, మేము సిద్ధంగా ఉన్నాం: శ్రేయస్**

వాతావరణం ఎలా ఉన్నప్పటికీ, తాము ఒక ప్రొఫెషనల్స్ బృందం, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు మానసికంగా సిద్ధమయ్యామని భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశారు. మ్యాచ్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ.. అవును, వర్షం పడే అవకాశం ఉంది.. అయితే దానిని మేము ఒక కారణంగా చూపలేం, ఇలాంటి అడ్డంకులు వస్తూనే ఉంటాయి. పరిస్థితి ఏదైనా సరే మేము మానసికంగా సిద్ధంగా ఉన్నాం, రేపటి మ్యాచ్‌లో వీలైనంత త్వరగా పరిస్థితులకు అలవాటు పడతామని పేర్కొన్నాడు.

# ఆసియా గేమ్స్?లో భారత్ సత్తా.. స్క్వాష్‌లో అనాహత్, అభయ్ సింగ్‌లకు సిల్వర్ మెడల్స్!






**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడలలో భారత స్క్వాష్ క్రీడాకారులు అద్భుత పోరాటపటిమ కనబరిచారు. పతకాల పట్టికలో ఇండియా తరఫున స్వర్ణాలు సాధించాలన్న వారి కల చివరి మెట్టుపై చేదిరిపోయింది. మహిళల, పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో బరిలోకి దిగిన యువ సంచలనం అహనాత్ సింగ్, సీనియర్ ప్లేయర్ అభయ్ సింగ్ హోరాహోరీగా పోరాడినప్పటికీ రజత పతకాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**స్వర్ణం కోల్పోయిన అహనాత్ సింగ్:**

మహిళల స్క్వాష్ సింగిల్స్ ఫైనల్‌లో భారత్ తరఫున బరిలోకి దిగిన యువ క్రీడాకారిణి అహనాత్ సింగ్ మలేషియాకు చెందిన స్టార్ ప్లేయర్ శివసంగరి సుబ్రమణియంతో తలపడింది. కేవలం 27 నిమిషాల పాటు కొనసాగిన ఈ పోరులో అహనాత్ 0--3 తేడాతో ఓడిపోయింది. తొలి రెండు గేమ్‌లను 4--11, 4--11 తో కోల్పోయిన అహనాత్.. మూడో గేమ్‌లో కొంత పోటీనిచ్చినప్పటికీ 7--11 తేడాతో వెనుకంజ వేసి సిల్వర్ తోనే సరిపెట్టుకుంది.

**చరిత్ర సృష్టించిన అభయ్ సింగ్:**

పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో భారత నంబర్ వన్ అథ్లెట్ అభయ్ సింగ్ మలేషియాకు చెందిన ప్రపంచ 17వ ర్యాంక్ ప్లేయర్ ఎయిన్ యో చేతిలో 9-11, 5-11, 5-11 తేడాతో పోరాడి ఓడిపోయాడు. ఈ ఓటమితో అభయ్ సిల్వర్ పతకం సాధించినప్పటికీ, 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించే సువర్ణావకాశాన్ని తృటిలో కోల్పోయాడు (స్వర్ణం గెలిచిన వారికి ఒలింపిక్స్ బెర్త్ లభిస్తుంది). కానీ, దిగ్గజ క్రీడాకారుడు సౌరవ్ ఘోషల్ తర్వాత ఆసియా క్రీడల సింగిల్స్ ఫైనల్ చేరిన రెండో భారత మెన్స్ ప్లేయర్ గా అభయ్ సింగ్ రికార్డు సృష్టించాడు. అర్జున అవార్డు గ్రహీత అయిన అభయ్.. ఈ ఏడాది అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ ఈ పతకాన్ని సాధించడం విశేషం.

**32కి చేరిన భారత్ పతకాల సంఖ్య:**

ఈ రెండు రజత పతకాలతో భారత్ పతకాల పట్టిక మరింత బలపడింది. ప్రస్తుత ఆసియా క్రీడలలో భారత్ సాధించిన మొత్తం పతకాల సంఖ్య 32కి చేరింది. ఇందులో 4 స్వర్ణాలు, 14 రజతాలు, 14 కాంస్య పతకాలు ఉన్నాయి. పతకాల వేటలో టీమిండియా అథ్లెట్లు అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్నారు.



# దిగ్గజాల వల్ల కాలేదు.. రావిపూడితో అవుతుందా?



సీనియర్ హీరోలు చిరంజీవి, నాగార్జున కలిసి సినిమా చేస్తే ఎలా ఉంటుంది.. ఆ ఆలోచన టాలీవుడ్ లో కొత్తదేమీ కాదు. కొన్నేళ్లుగా ఆ ఇద్దరు స్టార్ హీరోల కాంబోపై చర్చ జరుగుతూనే ఉంది. గతంలో ఏకంగా ఇద్దరు సీనియర్ డైరెక్టర్లు ట్రై చేసినా ఆ కాంబినేషన్ పట్టాలెక్కలేదు. ఇప్పుడు కొంతకాలంగా జరుగుతున్న మల్టీస్టారర్ ప్రచారానికి సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి పేరు యాడ్ కావడంతో మరోసారి ఇంట్రెస్ట్ మొదలైంది. నిజానికి చిరంజీవి, నాగార్జున ఇద్దరూ కొన్నేళ్లుగా టాలీవుడ్ లో టాప్ హీరోలుగా కొనసాగుతున్నారు. పర్సనల్ గా కూడా మంచి ఫ్రెండ్స్. ఒకరి సినిమాలను మరొకరు అభినందించుకోవడం, ఫ్యామిలీ ఈవెంట్స్ లో కలుసుకోవడం చూస్తూనే ఉంటాం. కానీ స్క్రీన్ పై మాత్రం ఇద్దరూ కలిసి కనిపించలేదు. ఆ కోరిక ఎప్పటికైనా తీరుతుందా అని అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు.

యితే ఆ కాంబో కోసం మొదటి ప్రయత్నం దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ టైమ్ లో జరిగింది. చిరంజీవితో అల్లుడా మజాకా, నాగార్జునతో హలో బ్రదర్ వంటి సినిమాలు చేసిన ఈవీవీ.. ఇద్దరినీ కలిపి మల్టీస్టారర్ చేయాలనే ఆలోచన చేశారు. అప్పట్లో ఆ ప్రాజెక్టుపై చర్చలు జరిగినా సినిమా మాత్రం ముందుకు వెళ్లలేదు. ఆ తర్వాత మరోసారి ఆ కాంబినేషన్ కు ట్రై చేశారు దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు. ఈసారి విషయం కాస్త ముందుకెళ్లింది. స్టోరీ రెడీ అయింది. చిరంజీవి, నాగార్జున ఇద్దరూ నటించేందుకు ఓకే చెప్పారు. షూటింగ్ మొదలై కొన్ని కీలక సీన్స్ ను షూట్ చేసినట్లు సమాచారం. అయితే కథ చిరు రోల్ కు పూర్తిగా సరిపోదనే అభిప్రాయంతో రాఘవేంద్రరావే ఆ ప్రాజెక్టును ఆపేశారు. దీంతో మరోసారి చిరు-నాగ్ మల్టీస్టారర్ కలగానే మిగిలింది. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత అదే కాంబోపై మళ్లీ ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా చిరంజీవి, నాగార్జునతో రావిపూడి మల్టీస్టారర్ చేయబోతున్నారని సోషల్ మీడియాలో వార్త చక్కర్లు కొడుతున్నాయి. అయితే రావిపూడికి సీనియర్ హీరోలతో పనిచేసిన ఎక్స్పీరియన్స్ ఉంది. వెంకటేష్ తో ఎఫ్2, ఎఫ్3, సంక్రాంతికి వస్తున్నాం వంటి సినిమాలు చేశారు. బాలకృష్ణతో భగవంత్ కేసరి మూవీ తెరకెక్కించారు. ఇటీవల చిరంజీవితో మన శంకర వరప్రసాద్ గారు మూవీ చేశారు. అందుకే నాగార్జునతో సినిమా చేయాలనే కోరిక తనకు ఉందని అనిల్ గతంలోనే చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు నాగార్జునతో అనిల్ రావిపూడి చేయబోయే ప్రాజెక్టులో చిరంజీవిని కూడా భాగం చేయాలనే ఆలోచన ఆయనకు ఉందట. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో ఆ మల్టీస్టారర్ తెరకెక్కుతుందని, 2028 సంక్రాంతి రిలీజ్ ను టార్గెట్ చేస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. అయితే ఇప్పటివరకు దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. కాబట్టి ఇది ప్రస్తుతానికి రూమర్ మాత్రమే. కానీ గతంలో ఈవీవీ, రాఘవేంద్రరావు వంటి దిగ్గజ దర్శకులు ప్రయత్నించి పూర్తి చేయలేకపోయిన చిరు- నాగ్ కాంబినేషన్.. ఇప్పుడు అనిల్ రావిపూడి చేతుల్లోకి వస్తుందనే వార్త మాత్రం అభిమానుల్లో ఇంట్రెస్ట్ పెంచుతోంది. నిజంగా ఈసారి ఆ కాంబో పాజిబుల్ అవుతుందా అనేది అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే వరకు వేచి చూడాల్సిందే.




Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965